ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శుక్రవారం 01, సెప్టెంబర్ 2023 16 పేజీలు



## ఆత్మీయంగా రక్షాబంధన్

- ఆనందోత్సవాల నడుమ రాఖీపౌర్ణమి



వివరాలు లోపలి పేజీల్లో...



# పాలేరు.. ఫైనల్



### ఏఐసిసి నుండి తుమ్మలకు గ్రీన్ సిగ్నల్




ఇటీవల వార్త పత్రికలో ప్రచురితమైన కథనం..

**ఈ నెల 6న కాంగ్రెస్‌లో చేరిక**
**తుమ్మలతో రేవంత్‌రెడ్డి భేటీ**
**కొత్తగూడెంలో జలగం పేరును సూచించిన తుమ్మల?**
**జలగం వెంకట్రావుకూ హస్తం పార్టీ ఆహ్వానం**

2వ పేజీలో...



పాలేరులో తాను పోటీ చేసి తీరుతానన్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన పంతం నెగ్గించుకున్నారు. స్వాతంత్ర్య అభ్యర్థిగా అయినా పోటీ చేయాలని భావిస్తున్న తుమ్మలను హస్తం పార్టీ అక్కున చేర్చుకుంది. కాంగ్రెస్‌లో తన పార్టీని విలీనం చేయడం ద్వారా షర్మిల కాంగ్రెస్ తరుపున పాలేరులో పోటీ చేస్తారన్న ఊహాగానాల నేపథ్యంలో గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని తుమ్మల నివాసానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వచ్చి ఆయనతో భేటీ అవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం పాలేరు సీటు విషయంలో డిల్లీ నుండి హామీ పొందిన తర్వాతనే తుమ్మలతో రేవంత్‌రెడ్డి భేటీ అయినట్లు తెలుస్తోంది. రాజకీయాలకైనా దూరంగా ఉంటా కానీ పాలేరును వదిలే ప్రసక్తే లేదని తుమ్మల తేల్చి చెప్పిన నేపథ్యంలో ఏఐసిసి అనుమతి పొందాకే పాలేరు సీటు విషయమై రేవంత్‌రెడ్డి స్పష్టమైన హామీతో తుమ్మలను కలిసినట్లు సమాచారం.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం



## ఈనాటి ఈ బంధమేనాటిదో..

సుదీర్ఘ రాజకీయ అనుభవం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రస్తుతం పూలబాట పరిచింది. అటు బీఆర్ఎస్‌లో ఇన్నాళ్లూ కొనసాగినా నేడో రేపో కాంగ్రెస్ గూటికి చేరబోతున్నా అక్కడా ఇక్కడా నాటి తెలుగుదేశం పార్టీ పేగు బంధమే ఉండటం ఆయనకు కలిసొచ్చిన అంశంగా చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి తుమ్మల తొలుత తటపటాయించినప్పటికీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో ఉన్న ఆత్మీయ అనుబంధమే ప్రధానంగా ఆయనను కాంగ్రెస్ గూటికి చేర్చబోతోంది. హైదరాబాద్‌లో తుమ్మల నాగేశ్వరరావుతో భేటీ అనంతరం మీడియాతో రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలే తుమ్మల పట్ల తనకున్న గౌరవాన్ని చెప్పకనే చెప్పాయి. తుమ్మల కేవలం ఖమ్మం జిల్లాకు చెందిన వ్యక్తి మాత్రమే కాదని రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగలిగిన వ్యక్తి అని చెప్పడం ద్వారా కాంగ్రెస్ పార్టీలో కూడా తుమ్మలకు సముచిత స్థానం ఉందని చెప్పకనే చెప్పారు. రాజకీయాల మాట ఎలా ఉన్నా తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్‌రెడ్డిల నడుమ గత రెండు దశాబ్దాలుగా స్నేహ సంబంధాలున్నాయి. అవే ఇప్పుడు తుమ్మలను కాంగ్రెస్ పార్టీ వైపు తీసుకెళ్లడంలో దోహదపడ్డాయని చెప్పవచ్చు.

## విద్యార్థులందరికీ ఓటు హక్కుపై అవగాహన కల్పించి ఓటర్లుగా నమోదు చేయాలి

-స్థానిక ప్రిన్సిపల్స్‌ను ఆదేశించిన మున్సిపల్ కమిషనర్

9లో..



## గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేయాలి

- కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:

గృహలక్ష్మి పథకానికి వచ్చిన ప్రతీ దరఖాస్తును క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం గృహలక్ష్మి పథకం ధరఖాస్తులు విచారణ ప్రక్రియపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 86,773 ధరఖాస్తులు వచ్చాయని, పథకానికి వచ్చిన ధరఖాస్తులు మండలాల వారీగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని, జాబితా ప్రకారం నిస్పక్షపాతంగా పారదర్శకంగా విచారన ప్రక్రియ చేపట్టాలని అన్నారు. పథకం అమలుకు ప్రభుత్వం జారీ చేసిన



2వ పేజీలో...

# పాలేరు ఫైనల్

**(మొదటి పేజీ తరువాయి..)**

కాగా తుమ్మల కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదాపుగా ఖరారైన నేపథ్యంలో చేరిక విషయమై నేడో రేపో అధికారిక ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ నెల 6న తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అదలా ఉండగా తుమ్మల కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్న క్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మిగిలిన నియోజకవర్గాల్లో రాజకీయ స్థితిగతులపై కూడా తుమ్మల తనతో మాట్లాడిన కాంగ్రెస్ పెద్దలకు వివరించినట్లు సమాచారం. ప్రధానంగా కొత్తగూడెం నియోజకవర్గంలో జలగం వెంకట్రావ్‌ను పోటీలో ఉంచడం ద్వారా కొత్తగూడెంతో పాటు మిగిలిన నియోజకవర్గాల్లోనూ మంచి ఫలితాలు ఉంటాయని తుమ్మల సూచించినట్లు తెలుస్తోంది.

## ఐటిఐ కళాశాలలో మెరుగైన విద్యాబోధన అందించాలి

### పిల్లలు అధిక సంఖ్యలో చేరేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

### ఆర్‌డిఓ కార్యాలయ ఏర్పాటుకు ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌ను సిద్ధం చేయాలి

### తహశీల్దార్ నాగరాజును ఆదేశించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళశాలలో మెరుగైన విద్యా బోధనను అందించాలని, పిల్లలు అధిక సంఖ్యలో చేరేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కాటారం మండలకేంద్రంలో పర్యటించారు. కార్యక్రమంలో ముందుగా ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌ను సందర్శించి కాటారంతో సహ నాలుగు మండలాలు కొత్త రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడుతున్నందుకు ప్రజలకు సేవలందించడానికి కాటారంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌ను వినియోగించడానికి సిద్ధం చేయాలని స్థానిక తహశీల్దార్ ఏ.నాగరాజును ఆదేశించారు. అనంతరం ఐటిఐ కళశాలను సందర్శించి విద్యార్థుల మౌళిక సౌకర్యాల కోసం మంజూరు చేసిన నిధులను తసంవరమే వినియోగించి కళశాలలో మరుగుదొడ్లు, త్రాగునీరు, ఇతరత్రా వసలను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. కళశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య పెరిగేలా చుట్టు ప్రక్క మండలాల్లో విస్తృత ప్రచారం చేపట్టి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో హజరయ్యేలా కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ భిక్షపతిని ఆదేశించారు. అదేవిధంగా కాటారం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి కాటారంలోని 501సర్వే నెంబర్‌లో సర్వే నిర్వహించి అర్హులైన వారికి ఎలాగైతే పట్టాలు పంపిణీ చేశామో సుందర్‌రాజ్‌పేటలో గల 91సర్వే నెంబర్ భూమిని మోఖ సర్వే చేసి గ్రామసభ నిర్వహించి అర్హులైన వారికి పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తహశీల్దార్ నాగరాజును ఆదేశించారు. ఈకార్యక్రమంలో కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీలు తోట జనార్దన్, జాడీ మహేశ్వరి, తహశీల్దార్ నాగరాజు, ఆర్అండ్‌బి డిఈ సాయిలు, ఏఈ అశోక్ కుమార్, ఐటిఐ కళశాల ప్రిన్సిపాల్ భిక్షపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## రైతులు సమగ్ర వ్యవసాయ విధానాలు పాటించాలి

### జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్

గణపురం, ఆగష్టు 31, ప్రభాతవార్త

రైతులు సమగ్ర వ్యవసాయ విధానాన్ని పాటించి అధిక దిగుబడులు పొందాలని జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్ అన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతుల పంట పొలాలను గురువారం సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రైతులకు పత్తిపంటలో ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. జిల్లా ఉద్యాన అధికారి సంజీవరావు మిరప నారు మళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రాజెక్టు మేనేజర్ గొల్లపెల్లి రత్నాకర్ భారతీయ వరి పరిశోధన స్థానం రాజేంద్రనగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో రూపొందించిన మినీ భూసార పరీక్ష కిట్ ద్వారా పరశురాంపల్లి గ్రామంలో భూసార పరీక్ష ఆవశ్యకతపై రైతులకు శిక్షన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నేతలలో ఉండాల్సిన పోషకాలు సమపాళ్లలో ఉన్నప్పుడు పంటల సాగులో పెట్టె పెట్టుబడులు తగ్గి మంచి దిగుబడులు పొందే అవకాశం ఉందన్నారు. రైతులు విధిగా తమ నేల పరీక్షలు జరిపి పోషక లోపాలు సరిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకిట్‌తో రైతు స్థాయిలో ప్రధాన పోషకాలు నత్రజని, పోటాష్, భాస్వరం, ఉదజని స్థాయి, పరీక్ష చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐలయ్య, విస్తరణ అధికారి ప్రణయ్ రైతులు కట్కూరి తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సాగర్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# లింగగూడెంలో వ్యక్తి దారుణ హత్య



పెనుబల్లి రూరల్, ఆగస్టు 31,ప్రభాతవార్త:

మండల పరిధిలోని లింగగూడెం గ్రామంలో కర్రి వెంకటరామయ్య అలియాస్ (రాంబాబు) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న కల్లూరు ఏసీపీ బొజ్జా రామానుజం, సత్తుపల్లి రూరల్ సీఐ హనూక్, ఎస్ఐ సూరజ్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులను, గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం. ...... గురువారం రాత్రి 8 సమయంలో వెంకట రామయ్య ఇంట్లో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు కర్రలతో ముకుమ్మడి దాడి చేయడంతో బలమైన దెబ్బలు తగలడంతో వెంకట రామయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకట రామయ్య మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



## ఈ నెల 6వ తేదీన జరిగే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం ప్రభాతవార్త:

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో గల గిరిజన నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగం కల్పించే నిమిత్తము జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే గిరిజన యువకుల వయసు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల గల యువతకి నవత రోడ్డు ట్రాన్స్‌పోర్ట్, ముత్తూట్ ఫైనాన్స్, సన్ షైన్ హెల్త్ కేర్, రిలయన్స్ లైఫ్ ఇన్సూరెన్స్, అపోలో ఫార్మసీ, టాటా లైఫ్ ఇన్సూరెన్స్, వెంకటేశ్వర సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీలలో గల ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఆసక్తి గల గిరిజన యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లుతో 06.09.2023 ఉదయం 9 గంటలకు ఐటీడీఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన తెలుపుతూ, పూర్తి సమాచారం కొరకు 8143840906, 8520869805 ఫోన్ నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



పెవిలియన్ గ్రౌండ్ నందు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎంతో ఘనంగా రాఖీ పౌర్ణమిను నిర్వహించుకున్నామని 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్ తెలిపారు. సభ్యులందరం ఒకరి నొకరం రాఖీలు కట్టుకుని, నాకు నీవు రక్ష, నీకు నేను రక్ష, మనిద్దరం దేశానికి రక్ష అంటూ అనురాగాల, అప్యాయతతో వాకర్స్ సోదరీమణులతో రాఖీలు కట్టుకుని, మిఠాయిలు తినిపించుకుని ఎంతో ఘనంగా రాఖీ పండుగను నిర్వహించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, రాకం శ్యామ్ బాబు, రామనాథం, నర్సింహారావు, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ గుప్త, అంబాల వెంకటేశ్వర్లు, సత్యం, డాక్టర్ నర్సింహారావు, నారాయణ, దామోదరరెడ్డి, రాణి, భాగ్య, మాధవి, జ్యోతి, రాజ్యలక్ష్మి, రామ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విచారణ టీములు ధరఖాస్తుదారులఇళ్లకే వస్తున్నందున ధరఖాస్తు చేసిన లబ్దిదారులు ఇంటికి సంబంధించిన ఏదేని ఆధారాలు ఉంటే వాటిని సిద్దంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

# తుమ్మలకు జరిగిన అవమానంపై ప్రతికారం తీర్చుకుంటాం

## -తుమ్మల శక్తియుక్తి ఏమిటో భవిష్యత్తులో తెలుస్తుంది..

## -తుమ్మల ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని శపథం చేసిన నాయకులు





*తల్లాడ,ఆగస్టు 31, ప్రభాతవార్త*

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అహం, ఆత్మాభిమానంపై దెబ్బ కొట్టి అవమానపరచిన వ్యక్తులపై ప్రతీకారం తీర్చుకుంటామని తుమ్మల అనుచరులు శపథం చేశారు. గురువారం సాయంత్రం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో తుమ్మల అనుచరులు సమావేశమై శ్రీరాముడికే కష్టాలు తప్పలేదని, పథకం ప్రకారం తుమ్మల గెలిస్తే తమ మనుగడ ఉండదని గ్రహించి టిక్కెట్లు రాకుండా అడ్డుకున్నారని తాత్కాలికంగా ఆ నాయకులు శునకానందం పొందవచ్చేమో గాని భవిష్యత్తులో తుమ్మల శక్తి యుక్తి ఏమిటో తెలియజేస్తామని హెచ్చరించారు. బిల్లుపాడులో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ దుందేటి వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జక్కంపూడి కృష్ణమూర్తి మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు ఆత్మాభిమానం ఉన్న వ్యక్తి అని,గత ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లాలో టీఆర్ఎస్ ప్రభంజనం లేకపోవడంతో తుమ్మలను ఆహ్వానించి ఎమ్మెల్సీ మంత్రి పదవి కట్టబెట్టారని, దానికి తగ్గట్టుగా జిల్లాను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. దీంతో గత ఎన్నికల్లో స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తుమ్మల ఓడిపోయినప్పుడు మా కత్తులే మమ్మల్ని మోసం చేశాయని ఒప్పుకుని, ఆనాడు పరిస్థితులకు భిన్నంగా తుమ్మలపై గెలిచిన ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకున్న తుమ్మల అభివృద్ధి విషయంలో ఏనాడూ రాజీపడలేదని, జిల్లా వ్యాప్తంగా ఆయన అనుచరులకు గుర్తింపు లేకపోయినా ఆత్మాభిమానం ఉన్న వ్యక్తి కావటం వలన ఆయన తొందరపడకుండా మమ్మల్ని ముందుకు సాగనివ్వలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయినా రాష్ట్ర వ్యాప్తంగా 30 అసెంబ్లీ స్థానాల్లో గుర్తింపు కలిగిన తుమ్మలకు గుర్తింపు ఇవ్వకపోవడం తమకు తీవ్రంగా కలిచివేసిందని, త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తుమ్మల ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసి డిస్ట్రిబ్యూటర్ కమిటి చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఆదూరి దాసూరావు, మూకర ప్రసాద్, గుర్రం



శ్రీనివాసరావు, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావు, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, కోడూరి రాము, పోతురాజు కోటయ్య, సరికొండ అప్పలరాజు, మాగంటి వెంకటేశ్వర్లు, మల్లీడు కోటేశ్వరరావు, వేమిశెట్టి నాగన్న, అన్నెం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా ఆవులు తరలిస్తున్న వ్యాన్ పట్టివేత



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:*

అక్రమంగా ఆవులను తరలిస్తున్న వాహనాన్ని స్థానిక పోలీస్‌లు గురువారం పట్టుకున్నారు. ఆంధ్ర ప్రాంతం తుని నుండి బొలోరో వాహనంలో 17 ఆవులను అతి క్రూరంగా, కర్కసంగా వాహనంలో కుక్కి రవాణా చేస్తుండగా సమాచారం అందుకున్న స్థానిక పోలీస్‌లు స్థానిక అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఆవులను క్రూరంగా కిక్కిరిసి తరలించడం చూపరులకు కలచివేశాయి. కాగా పోలీస్‌లు ఈ అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి రవాణా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకొని గోవులను పోలీస్‌లు పాల్వంచ గో సంరక్షణ కేంద్రానికి తరలించారు.

## తల్లాడలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





*తల్లాడ,ఆగస్టు 31, ప్రభాతవార్త*

అన్నా చెల్లెళ్ళ బంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి వేడుకలను మండల కేంద్రమైన తల్లాడలో కుల మతాలకతీతంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చెల్లెళ్ళు తమ అన్నయ్యలకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రాఖీ దుకాణాల వద్ద, స్వీట్ షాపుల వద్ద సందడి నెలకొంది.

## శేగిరెడ్డిని పరామర్శించిన కొండూరు





*తల్లాడ, ప్రభాతవార్త*

అనారోగ్యంతో మృతిచెందిన అయిలూరి నాగమ్మ మృతదేహానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు కొండూరు కిరణ్ డిసిసిబి డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, కొండూరు కోటేశ్వరరావు, జక్కం పూడి కృష్ణమూర్తి, దుందేటి వీరారెడ్డి నివాళులర్పించారు. నాగమ్మ భర్త సత్యనారాయణరెడ్డి కుర్నవల్లి మాజీ సర్పంచ్‌గా పని చేసి, ఏడాది క్రితం మృతి చెందారు. ప్రవాస భారతీయుడైన శేగిరెడ్డి శ్రీనివాసరెడ్డిని సత్యనా రాయణరెడ్డి దంపతులు చిన్నప్పుడే ఆలనా పాలనా చేసుకున్నారు. విషయం తెలియగానే శ్రీనివాసరెడ్డి సతీమణితో కలిసి హుటాహుటీన అమెరికా నుండి దహన సంస్కారాలకు తరలివచ్చారు. శ్రీనివాసరెడ్డిని నాయకులు పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో అయిలూరి వెంకట కోటారెడ్డి, జక్కంపూడి కృష్ణమూర్తి, దుందేటి వీరారెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసిం హారావు, గంటల వెంకటాచారి,పోతురాజు కోటయ్య,అన్నెం వెంకటేశ్వ రరెడ్డి పరామర్శించారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవులు పట్టివేత



*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన నెల్లిపాక నుండి పండితాపురం సంతకు 3 పెయ్యి దూడలు, రెండు కోడె దూడలను తీసుకొని వెళుతున్న టీఎస్ 28 టీఏ 2871 నెంబరు గల ఆటోను బూర్గంపహాడ్ పోలీస్ వారు పట్టుకొని పాల్వంచ అన్నపూర్ణ గో సంరక్షన సమితికి అప్పగించారని ప్రధాన కార్యదర్శి ఆంజనేయ శర్మ తెలియజేశారు.

## బోర్ నీళ్ల మోటర్ ఎత్తుకెళ్లిన దొంగలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల మేజర్ గ్రామపంచాయతీ సారపాక నందు మసీద్ ఏరియాలో గల అలీమ్ ఖాన్(ఐటీసీ ఎంప్లాయ్) ఇంట్లో రాత్రి దొంగలు పడి బోర్ నుంచి నీళ్ల తోడే మోటర్‌ను పైపులు బయటకు లాగి కట్ చేసి ఎత్తుకెళ్లారు. గత కొంతకాలంగా ఆ ఇంట్లో ఎవరూ ఉండటం లేదని గ్రహించిన దొంగలు పక్కా వ్యూహాంతోనే దొంగతానికి పాల్పడ్డట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో బూర్గంపహాడ్ మండలంలో పలు చోట్ల వరుస దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బూర్గంపహాడ్ పోలీసు వారు అప్రమత్తమై దొంగతనాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## 15వ సారి రక్తదానం చేసిన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు నాగరాజు



*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

భద్రాచలంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జయమ్మ అనే పేషెంట్‌కి అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం ఉండటంతో వారు మనం ఫౌండేషన్‌ని సంప్రదించగా వెంటనే స్పందించిన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు కుమ్మరపల్లి నాగరాజు బ్లడ్ ఇవ్వడం ఇది 15వ సారి. ఆయనకు జయమ్మ కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అక్క తమ్ముడు అనుబంధం ప్రతీక రాఖీ

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లతో ప్రతి గ్రామంలో గురువారం సందడి వాతావరణం నెలకొన్నది. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఇంటిలో అక్క తమ్ముడు, అన్న చెల్లి రాఖీ కట్టించుకుని మిఠాయిలు తినిపించుకొని ఆనందంగా గడిపారు. పవిత్రమైన దానికి ప్రత్యేకత రాఖీ, అన్న చెల్లికి, తమ్ముడు అక్కకి బహుమతుల రూపంలో అందించి, వారి దీవెనలు ఆశీస్సులు తీసుకొని సుఖ సంతోషాలతో జీవించాలని పూర్తిగా కోరుకుంటారు.




# అనారోగ్యంతో బాధపడుతున్న సోందె వీరయ్యకు ఆర్థిక సహాయం అందజేత

భద్రాచలం, ప్రభాతవార్త : న్యూరో సమస్యతో చికిత్స పొందుతున్న ఆదివాసీ ఉద్యమ నాయకుడు సోందె వీరయ్యకు ఆదివాసీ ఉద్యోగస్తులు, ఆదివాసీ ఉద్యోగస్తులు గురువారం రూ.1.25లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోందె వీరయ్యను ఏటీఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు, ఏటీఏ, ఏఎస్ప్, ఏపీఎస్‌పీ బృందం గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య చికిత్సల కోసం రూ.1.25లక్షలను వీరయ్య కుటుంబానికి అందించారు. సోందె వీరయ్య త్వరగా కోలుకోవాలని, భవిష్యత్తులో చికిత్సలకు అవసరమైన నిధులను అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొర్సా నాగేశ్వరరావు, పాండ్రు హేమసుందర్, వెంకటేశ్వరరావు (కే.వీ), సోయం తదితరులు పాల్గొన్నారు. హనుమంతరావు, సోయం కామరాజు, నూపా



# రైతులకు విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వాలి

**-డీడీలు కట్టి నాలుగు సంవత్సరాలుగా**

**గడుస్తున్నా అందని విద్యుత్ సౌకర్యం**

**-సీపీయం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను డీడీలు చెల్లించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు రైతాంగానికి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ ఆరోపించారు. మండల పరిధిలోని సుబ్బారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సీపీయం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ జిల్లా నాయకుడు మర్మం చంద్రయ్య సమక్షంలో గ్రామపంచాయతీ సర్పంచ్ వర్సా చిన్నారావుకు రైతుల సమస్యలపై ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ .. రైతాంగం విద్యుత్ కనెక్షన్ల కోసం డీడీలు చెల్లించి సంవత్సరాలుగా గడుస్తున్నా విద్యుత్ సౌకర్యం అందలేదని వర్షాభావంతో రైతులు సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, తమ పొలాల్లో ఉన్న బోర్లకు త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం లేక రైతాంగం ఇబ్బంది పడుతుందని వారు ఆరోపించారు. వెంటనే రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రామచిట్టి, సోందె భద్రయ్య, తెల్లం రాంబాబు, సోందె లచ్చమ్మ, వర్సా వీరయ్య, వర్సా ముత్యాలు, తెల్లం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న అరుణాచలంలో భక్తి శ్రద్ధలతో అరుణగిరి ప్రదక్షణ

**-తొలిసారి అరుణగిరి ప్రదక్షణలు ప్రారంభం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న శ్రీద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం సహస్రలింగం చిన్న అరుణాచలం క్షేత్రంలో తొలిసారిగా అరుణగిరి ప్రదక్షణలు ప్రారంభం అయ్యాయి. నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్రంలో ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో ఈ అరుణగిరి ప్రదక్షణలు ప్రారంభం అయ్యాయి. బుధవారం నుండి గురువారం ఉదయం 8 గంటల వరకు అరుణగిరి ప్రదక్షణలు జరిగాయి. పెద్ద అరుణాచలంలో జరిగే విధంగా ఈ చిన్న అరుణాచల క్షేత్రంలో కూడా ప్రతి పౌర్ణమి రోజున అరుణగిరి (సహస్ర లింగ) ప్రదక్షణలు జరుగుతాయని, అరుణాచలేశ్వరుడు, అరుణాచల మహత్యంలో చెప్పిన విధంగా అరుణాచలేశ్వరుడు సహస్ర భుజాలు, సహస్ర శీర్షాలతో సహస్ర లింగంగా చిన్న అరుణాచలంలో వెలుగొందుతున్నాడని, శివనాగస్వామి భక్తులు తెలిపారు. ఈ గిరి ప్రదక్షణలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి రోజు చిన్న అరుణాచల క్షేత్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అరుణగిరిప్రదక్షణలు చేశారు.



# శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో సాయిబాబా వారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. బాబా వారికి నూతన వస్త్రములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వీ.టీ.వీ.రమణారావు, ఆలయ కమిటీ సభ్యులు కెల్లా శేఖర్, కెల్లా వేణుగోపాల్, బైరెడ్డి సీతారామారావు, బైరెడ్డి జయవెంకటరమణ, కెల్లా ప్రకాష్, కర్రి రవీంద్రకుమార్, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ముగూడెంలో ఉత్సాహంగా రాఖీ పండుగ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలో గురువారం రాఖీ పండుగను అనేక గ్రామాలలో ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. సుదూర ప్రాంతాలలో ఉన్న అక్కచెల్లెళ్ళు తమ స్వగ్రామానికి వచ్చి అన్నదమ్ముళ్ళకు రాఖీలను కట్టి మిఠాయిలు తినిపించుకున్నారు. వెలకట్టలేని బంధాలను వదులుకోలేని అనుబంధాలను గుర్తు చేసుకుంటూ ప్రియమైన అక్కచెల్లెళ్ళు, అన్నదమ్ములకు రాఖీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో, దుమ్ముగూడెంలో శ్రీముత్యాలమ్మ దేవాలయంలో, శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో లక్ష్మీనగరంలోని శ్రీదాసాంజనేయస్వామి వారి ఆలయంలో, నడికుడి అడ్డరోడ్డ వద్ద వెలసి ఉన్న శ్రీకాళికా దేవి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆనందోత్సాహాల నడుమ రక్షాబంధన్ వేడుకలను నిర్వహించుకున్నారు.

# రక్షా బంధన్ రోజున అన్నా, చెల్లెళ్ల బంధంగా కవలలు జన్మ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం, మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన గర్భిణీ మహిళా పాండవుల సాయి గీత ప్రసవం కోసం భద్రాచలం పట్టణంలోని శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చేరగా గురువారం ఉదయం 9 గంటలకు శ్రీ సురక్ష హాస్పిటల్‌లో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సూరపనేని శ్రీకాంతి శస్త్ర చికిత్స చేయగా కవలలు జన్మించారు. కాగా రక్షాబంధన్ రోజు అన్నాచెల్లెళ్ల బంధానికి మారు రూపుగా అన్న, చెల్లెలు కవలలుగా జన్మించడం విశేషంగా చోటు చేసుకుంది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తరుస్తూ శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ సురపనేని శ్రీకాంతికు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు, డైరెక్టర్స్ డాక్టర్ అక్కినేని లోకేష్, డాక్టర్ సూరపనేని శ్రీకాంతి మాట్లాడుతూ.. రక్షాబంధన్ రోజున మా హాస్పిటల్ నందు మొదటి కాన్పులోనే కవలైన అన్నా, చెల్లెళ్లకు జన్మనివ్వడం చాలా సంతోషంగా ఉందని, అలాగే తల్లిబిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉన్నారని తెలిపారు.

# ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు పంపిన టీపీటీఎఫ్

భద్రాచలం క్రైం, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) పిలుపులో భాగంగా కేజీబీవీ సిబ్బంది, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు తాము పనిచేస్తున్న విద్యారంగ, ఉపాధ్యాయుల, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పోస్ట్ కార్డులు రాసి ముఖ్యమంత్రికి పోస్ట్ చేస్తున్నట్లు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.రాజు రాష్ట్ర, జిల్లా రాష్ట్ర నాయకులు ఎం.రామాచారిలు తెలిపారు. కనీస మూల వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అన్ని రకాల సెలవులను మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, స్పెషలాఫీసర్ల సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థులకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించాలని తదితర సమస్యల పరిష్కారానికై బోధన, బోధ నేతర సిబ్బంది ముఖ్యమంత్రి పోస్ట్ కార్డులు రాసి పోస్ట్ చేస్తున్నారని, అదేవిధంగా బదిలీలు, పదోన్నతులు షెడ్యూలు విడుదల చేయాలని, అవసరమైన కొత్త పోస్టులను మంజూరు చేయాలని, రెసిడెన్షియల్ స్కేల్‌లను వర్తింపజేయాలని, ఉపాధ్యాయులను హాస్టల్ అదనపు విధుల నుండి మినహాయించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన పరిపాలన, పర్యవేక్షణ, అకాడమిక్ విధానం అమలు చేయాలని, తదితర గిరిజన విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఎంకి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు పోస్ట్ కార్డులు రాసి పోస్ట్ చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వినూత్నశైలీలో 2వ ఏఎన్ఎంల నిరసన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా 2వ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని గత 16 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుల చిత్రపటాలకు భద్రాచల పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 2వ ఏఎన్ఎంలు రాఖీలు కట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా నేషనల్ హెల్త్ మిషన్‌లో గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్న రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీలు కట్టి మా కోరికలు నెరవేర్చమని రెండవ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్లా సాయికుమార్, సారిక బల నాగమ్మ, వీరభద్రమ్మ, సమ్మక్క, స్వరాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, స్వాతి, పూర్ణ, పద్మ, ముత్తమ్మ, శ్యామల, భూలక్ష్మి, భద్రమ్మ, సరస్వతి, విజయ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



# పనులను త్వరితగతిన పూర్తిచేయండి

- పనుల ఆలస్యం గుత్తేదారుల పనితీరుపై అసంతృప్తి-అభివృద్ధిపనులను పరిశీలించిన కలెక్టర్,జడ్పీఛైర్మన్



**మధిర,ఆగస్టు31ప్రభాతవార్త**

మధిర నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి నిర్మాణపనులను గురువారం జిల్లా కలెక్టర్ విపిగౌతమ్, జిల్లా పరిషత్ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్‌తో కలిసి పరిశీలించారు. తొలుత నిర్మాణంలో ఉన్న ఇండోర్‌స్టేడియం పనులను పరిశీలించిన కలెక్టర్ పనులు జాప్యంపై గుత్తేదారును ప్రశ్నించి బిల్లులు రాకపోవడంతో కొంత ఆలస్యం అవుతున్నదన్న సమాధానంతో అసంతృప్తిని వ్యక్తంచేసిన ఆయన పనులు పూర్తిచేయడం జరిగితే బిల్లుల చెల్లింపులు జరుగుతాయని, మీరు చేయలేకుంటే వేరేవారికి పనులను అప్పగించడం జరుగుతుందంటూ 15రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. అక్కడినుండి వందపడకల ఆసుపత్రి వద్దకు చేరుకున్న కలెక్టర్ ఆసుపత్రి భవన గదులకు సంబందించి కొన్ని మార్పుచేర్పులను సూచించడంతో పాటు గ్రౌండ్‌ఫ్లోర్,ఫస్ట్ ఫ్లోర్ పనులను ప్రజలకు సేవలను అందించేందుకు వీలుగా వేగవంతంగా పూర్తిచేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న మిషన్‌భగీరథ వాటర్‌ట్యాంక్ పనులను పరిశీలించి, సంబంధిత కాంట్రాక్టర్,అధికారులు, మున్సిపల్ అధికారులతో తాగునీటి సరఫరాకు సంబందించి వివరాలు తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం4500 పంపుకనెక్షన్‌లను ఇవ్వడం జరిగిందని, మరికొన్నింటిని త్వరలోనే పూర్తిచేస్తామని కలెక్టర్‌కు వారు తెలిపారు. కాగా పైప్‌లైన్ల నిర్మాణంలో బాగంగా రోడ్‌క్రాసింగ్‌లు, సిసిరోడ్ల తవ్వకాలకు సంబందించి నెలకొన్న పనులను పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇల్లెందులపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ ఆడిటోరియం పనులను, 13వవార్డు పరిధిలో ఉన్న డంపింగ్‌యార్డ్ పనులను, మడుపల్లిలో డంపింగ్‌యార్డ్,సిసిరోడ్‌పనులను ఆయన పరిశీలించారు. మహాత్మాజ్యోతిభాపూలే బిసి బాలికలసంక్షేమ పాఠశాల,కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన మధ్యాహ్నాభోజన ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థినీలతో కలిసి భోజనం చేసారు. ఈసందర్భంగా ఆయనకు తొలుత విద్యార్థిని రేగండ్లలక్ష్మీతిరూష, మున్సిపల్‌వైస్‌ఛైర్‌పర్సన్ శీలంవిద్యాలత, సంక్షేమ పాఠశాల విద్యార్థినీలు రాఖీలు కట్టారు. ఈకార్యక్రమాల్లో మున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకలత, ఎఎంసి ఛైర్మన్ బంధంశ్రీనివాసరావు, జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ డా.బి.వెంకటేశ్వర్లు, మధిర సూపరింటెండెంట్ రవికుమార్,ఆర్ఎంఓ డా.అనిల్‌కుమార్, కమీషనర్ రమాదేవి, ఎఇ నరేష్‌రెడ్డి,డిఎస్‌డివో సునీల్‌రెడ్డి,పిఆర్ఇఇ కెవి.శ్రీనివాస్, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడివో సిలార్‌సాహేబ్‌తో పాటు పలువురున్నారు.

## సోదరబంధానికి ప్రతీక రక్షాబంధన్
## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

సోదరుల రక్షణకు సోదరీమణులు ఏర్పాటు చేసే రక్షబంధన వేడుకలను శ్రావణ పౌర్ణమి రాఖీ పౌర్ణమి వేడుకలను గురువారం మండలమంతటా ఘనంగా నిర్వహించుకున్నారు.తమ సోదరులకు రాఖీ కట్టడానికి దూర ప్రాంతాలనుండి అక్కా చెల్లెళ్ళ రాక పోకలతో అన్ని గ్రామాలలో కూడా కోలాహలంగా పండగ వాతావరణం సంతరించుకుంది.ప్రత్యేక టిక్కెట్టులు పెట్టి ప్రయాణీకులకు సేవలందించడంతో ఆర్‌టిసి బస్సులు కూడా కళకళ లాడాయి. తోడబుట్టిన సోదరులకే కాక ప్రేమ ఆప్యాయతలతో దగ్గరయిన సోదర సమానులందరికీ రక్షలు కట్టి తమ ప్రేమను చాటుకున్నారు ఆడపిల్లలు. పిల్లలు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకుని ఆనందోత్సాహాలతో గడిపారు. సోదరులు అందించిన కానుకలతో సంతోషాలను పంచు కున్నారు. తమ సోదరులు ఎటువంటి విపత్తులు ఎదురుకోకుండా భగవంతుడు వారికి రక్ష కల్పించాలనే కోరికతో కట్టే రక్షలే రాఖీలని తమ తోబుట్టువులకు మంచి జరగాలని సోదరీమణులు కోరుకున్నారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రేగట్టె

**నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

రాఖీ పండుగ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డికి రాఖీ కట్టి తమ సోదర ప్రేమను చాటుకున్నారు నకిరేకల్ జడ్‌పిటిసి మాధ ధనలక్ష్మి నగేష్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన ఆమెను ఆశీర్వదించడంతో పాటు జిల్లాలోని మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మద్దెలమ్మ దేవాలయ బోనాల మహోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, ఆగస్టు 31 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ మరుద్వతి మద్దెలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం సందర్భంగా గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. మార్కండేయ దేవసాథనం నుంచి ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలను ఊరుగింపుగా బయలుదేరి గ్రామ దేవతల అయిన బొడ్రాయికి చేరుకుని అక్కడి నుంచి రామాలయం మీదుగా శ్రీ మద్దెలమ్మ దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక వేషదారణలో జోగినీ సుదాస్వామికళా నృత్యాలతో ఊరుగింపు కన్నుల పండుగగా సాగింది. ఉత్సవాలకు ముఖ్య అతిధిగా మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ ఛైర్మన్ బత్తుల శ్రీశైలంలు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో కౌన్సిలర్ బొడిగె బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, గోశిక కరుణాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు గోశిక స్వామి, ఉపాధ్యక్షులు గుర్రం నర్సింహా, కార్యదర్శి గుర్రం రవీందర్, సహాయ కార్యదర్శి గంజి రామ చంద్రం, కోశాధికారి జెల్లా నర్సింహా, సభ్యులు బాల్యం చంద్రయ్య, వనం రాజు, గోశిక రాజేంందర్, నల్ల రమేష్, కోడి వనిత, వనం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తికి రాఖీ కట్టిన సర్పంచ్ రత్నం



**చిట్యాల రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త**

అన్నాచెల్లెళ్ల బంధానిరకి ప్రతిరూపమైన రాఖీ పౌర్ణమి వేడుకలను చిట్యాల మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. అక్కా చెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఈ మేరకు రాఖీ కట్టిన సోదరీమణులకు సోదరులు కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా చిట్యాల మండలం గు ండ్రాంపల్లి గ్రామ సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నార్కెట్‌పల్లి కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.




## శాంతి నిలయంలో రాఖీ వేడుకలు



**ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 31**

మండల కేంద్రంలోని మానసిన వికలాంగుల శరణాలయం శాంతి నిలయంలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత విద్యార్థులచే రాఖీలు కట్టించి వారికి ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని అందించారు. వారికి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. రజిత మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, అనురాగ, అప్యాయతలకు ప్రతీక అయిన రాఖీ పండుగను మానసిన దివ్యాంగుల మధ్య జరుపుకోవడం వారు ఆనందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, సభ్యులు వెంకట రోషన్, సిలివేరు రామకృష్ణ, సిలివేరు హనుమంతు, విద్యార్థులు సోను, కావ్య, నాగమణి, మేఘన, అంబిక, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామలింగేశ్వరుని కళ్యాణోత్సవము



**నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి నెల పౌర్ణమి తిధి రోజు నిర్వహించే మాస కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారి మహా మండపం లో గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వధూవరులగా వేంచేయింపజేసి కళ్యాణోత్సవ ఘట్టాలను భక్తుల కు వివరింపచేస్తూ మాసకళ్యాణంను నిర్వహించారు.ప్రతి నెల అమావాస్య ప్రత్యేక పూజలతో పాటు పౌర్ణమి రోజున మాస కళ్యాణోత్సవాలను ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తారు.స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొనడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.

## సత్తిరెడ్డి మృతి పట్ల సంతాపం

**నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

సీనియర్ సిపిఎం నాయకులు గత 15 ఏళ్ళుగా మండల వైస్ ప్రెసిడెంట్‌గా సేవలందించి గ్రామ మాజీ సర్పంచ్‌గా పేద ప్రజలకు, అణగారిన వర్గాల కోసం తీవ్రంగా కృషి చేసిన కామ్రేడ్ సామ సత్తిరెడ్డి అకాల మరణం చెందడంతో ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు సిపిఎం నాయకులు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, పార్టీ మాజీ కార్యదర్శి గాలి నర్సింహ్మా, సిఐటియు జిల్లా నాయకులు చింతపల్లి బయ్యన్న, మండల కమిటి సభ్యులు దండు నాగరాజు, పల్ల అశోక్, మాజీ సర్పంచ్ మర్రి రామలింగం, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*జూలూరుపాడు, ఆగస్టు 31 - ప్రభాతవార్త:*



అన్నాచెల్లెళ్ల అనుబంధం ఆప్యాయత ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచిన రక్షాబంధన్ (రాఖీ పండుగ)ను గురువారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. తమ సోదరులకు సోదరీమణులందరూ స్వీట్లు తినిపించి రాఖీలు కట్టి ఆప్యాయతలను చాటుకున్నారు. ఏడాదికి ఒకసారి వచ్చే రాఖీ పండుగ కావడంతో సోదరుల ఇళ్లకు సోదరీమణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మహిళల రాకపోకలతో మండలంలోని గ్రామాల్లో పండుగ వాతావరణం సంతరించుకుంది. రాఖీ సందర్భంగా ప్రత్యేక రాఖీ దుకాణాలు స్వీట్లు, మిఠాయిలు, దుకాణాలు వెలిశాయి. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతీ ఒక్కరూ పండగను జరుపుకున్నారు.

## మిలీనియం క్లబ్ సేవలు విస్తరించాలి : సీఐ రమేష్

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 31 - ప్రభాతవార్త:*



మిలీనియం క్లబ్ అందిస్తున్న స్వచ్ఛంద సేవలు మరింతగా విస్తరించాలని కొత్తగూడెం టూటౌన్ సీఐ రమేష్ కోరారు. రక్షాబంధన్ సందర్భంగా మిలీనియం క్లబ్ సభ్యులు షీటీమ్ సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. సీఐ మాట్లాడుతూ... సమాజ హితం కోసం లయన్స్ క్లబ్ వారు అందించే సేవలు అమోఘమని కొనియాడారు. మున్ముందు చేపట్టే కార్యక్రమాల్లో తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ సక్రు, జేబీ మోహన్, పితాని సత్యనారాయణ, బొక్క శ్రీనివాస్, గుత్తుల విజయలక్ష్మి, నాగలక్ష్మి, అనురాధ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచగుళ్ల ఆలయంలో నూలు పౌర్ణమి వేడుకలు

*పాలకుర్తి, ఆగస్టు 31, ప్రభాతవార్త:*

రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం మండలకేంద్రంలోని గుడివాడ చౌరస్తాలోని పంచగుళ్ల దేవాలయంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీలు నూలు పౌర్ణమిని ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పంచగుళ్ల ఆలయంలో శ్రీభక్త మార్కండేయ స్వామి వారికి అర్చకులు గంగు రఘుశర్మ పంచామృతాభిషేకం, గణపతి హోమం, యజ్ఞోపవిత ధారణ జరిపారు. అనంతరం పద్మశాలి కులపెద్దలు, కులస్తులు జంజం, యజ్ఞోపవితాదారణ చేసి గాయత్రి మంత్రం ఉచ్చరించి భక్తిశ్రద్ధలతో ధరించారు. నూలుపోగు ఉద్భవించిన పవిత్రమైన రోజు నేడు నూలు పౌర్ణమి, రక్షాబంధన్‌ను పట్టణ పద్మశాలీలు ఘనంగా జరుపుకున్నారు. పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, కులపెద్దలు కాటబత్తిని రమేష్, చిలుకమారి ఉప్పలయ్య సోమేశ్వర్, తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, పాల్గొన్నారు.

# వానాకాలం ధాన్యం సేకరణకు కార్యాచరణ రూపొందించాలి

*కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:*



వానాకాలం ధాన్యం సేకరణకు కార్యాచరణ రూపొందించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. వానాకాలపు పంట కొనుగోలుపై గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్షించారు. వానాకాలంలో ధాన్యం కొనుగోలుకు ముందస్తుగా కార్యాచరణ రూపొందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రసానధ్ద్రయిలో పర్యటించి జిల్లాలో సాగవుతున్న వరి పంట రకాలను నిర్ణీత ప్రొఫార్మాలో నమోదు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు సీఎంఆర్ ప్రక్రియను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ అధికారి ఆలీం, ఏడీఏ రవికుమార్‌లు పాల్గొన్నారు.

# చెల్లికి రక్షగా... అన్నయ్య...

**- ఘనంగా రక్షాబంధన్ వేడుకలు**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 31 - ప్రభాతవార్త:*





"ఏ కష్టం వచ్చినా... ఎలాంటి ఆపద ముందుకొచ్చినా...నీకు ముందుగా నేనుంటా... నీకు ఏ కష్టం రాకుండా... నిన్ను ఒక రక్షలాగా



కాపాడుకుంటానమ్మా..." అంటూ అన్నయ్య ఇచ్చే భరోసా... తనకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అన్నయ్య... తమ్ముడు ఉన్నారనే ధ్యేయంతో చెల్లెళ్లు... అక్కలు సంతోషంగా ఉంటారు... ఈ ఆప్యాయత... అనుబంధం... ప్రేమానురాగాలు పరిడవిల్లిన వేళ రాఖీ సంబురాలు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఘనంగా జరిగాయి. గురువారం తెల్లవారు జామున తలస్నానాలు ఆచరించి పూజా కార్యక్రమాలు చేసుకున్న తర్వాత అన్నాచెల్లెళ్ల



అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్‌ను జరుపుకున్నారు. కొత్తగూడెంలో చిన్నారి ఆద్యశ్రీ తన సోదరుడు అద్వైత్‌రాజ్‌కు రాఖీ కట్టింది. అదే విధంగా తన సోదరుడు విఘ్నేష్‌కు అతని చెల్లి నక్షత్ర రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపింది. అదే విధంగా జిల్లాకేంద్రంలో ఎస్పీ వినీత్‌కు సఖి మహిళా సంఘాల నాయకులు అందరూ కలిసి రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఓ చిన్నారి మేఘనశ్రీ తన తండ్రికి రాఖీని కట్టి స్వీట్లు తినిపించింది... ఇలా పండుగ



అంబరాన్నంటేలా సంబురంగా జరిగింది.





# వాగ్ధానాలు అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**-కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*జనగామ టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:*

ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేయించడంలో కాంగ్రెస్‌పార్టీకి ఎవరు సాటిరారని, అందులో భాగంగానే ఇటీవల కర్నాటకలో జరిగిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చి మాట నిలుపుకున్న ప్రభుత్వం సిద్ధరామయ్య ప్రభుత్వం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, గృహలక్ష్మి, రాష్ట్ర ఖజానాపై రూ.40వేల కోట్ల భారం పడినా ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. తెలంగాణలో ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ 99హామీలు ఇచ్చి కేవలం 9హామీలు మాత్రమే నెరవేర్చిందని, మోసం, మాయమాటలతో నిత్యం తెలంగాణ ప్రజలను నయవంచనకు గురిచేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని, స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ అనేక రంగాల్లో అభివృద్ధిని సాధించి దేశాన్ని ప్రగతికి వైపు నడిపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఐతే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు స్థాపించిన పబ్లిక్ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం అంగట్లో సరుకుల్లాగా అమ్ముకుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# వట్టేజానయ్య యాదవ్‌పై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

- బీసీ నాయకుడు టిక్కెట్ అడిగితే కేసులు పెడతారా: కామేష్
- బీఎస్పీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన



కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లా బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలిపారు. బలహీన వర్గాల వారు ఎన్నికల్లో పోటీ చేయకూడదా... టిక్కెట్ అడిగితే కేసులు పెట్టి జైలుకు పంపిస్తారా అంటూ ప్రశ్నించారు. మంత్రి జగదీస్‌రెడ్డి ప్రోద్భలంతో అక్రమ కేసులు నమోదు చేశారని, బీసీ నేత ప్రజాబలంతో రాజకీయంగా ఎదుగుతుంటే అగ్రవర్ణ నాయకులు అణగదొక్కాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇన్ని రోజులు లేనిది ఒక్క రోజులేనే 72 కేసులు నమోదు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గంధం మల్లికార్జున్‌రావు, సాయి, గుడివాడ రాజేందర్, నీలా, దీపిక పాల్గొన్నారు.




## నాస్తిక సంఘం కేంద్ర కమిటీ సభ్యుడిగా చార్వాక

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 31 - ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన కేంద్ర కమిటీ సమావేశం ఆధారంగా భారత నాస్తిక సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జయగోపాల్ అనుమతితో పూర్వపు ఉమ్మడి రాష్ట్ర క్రియాశీలక నాయకుడైనటువంటి చార్వాక, కొత్తగూడెం, తెలంగాణను ప్రస్తుత కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఇకపై అనగా 29.8.2023 నుంచి భారత నాస్తిక సమాజం సంఘం నియమావళికి కట్టుబడి చార్వాక కేంద్ర కమిటీ సభ్యుడిగా కొనసాగనున్నారు.

## గురుకులంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

ములకలపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :



ములకలపల్లి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ శెనగపాటి మెహరామణి హాజరై రక్షాబంధన్ విశిష్టతను వివరించారు. రక్షాబంధన్‌తో అన్నాచెల్లెలు, అక్కాతమ్ముళ్ల ప్రేమానురాగాలు మరింత పెరుగుతాయన్నారు. లయన్స్‌క్లబ్ బాధ్యులు ఈ వేడుకను ఇక్కడ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టడంతో పాటు క్లబ్ సభ్యులకు, ఉపాధ్యాయులకు సైతం రాఖీలు కట్టి అనురాగ, ఆప్యాయతలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రేపాక ప్రసాదరావు, క్లబ్ కోశాధికారి ఎండి.రంజాన్, సభ్యులు కుంజా జగన్, రైతుబంధు కోఆర్డినేటర్ శెనగపాటి సీతారాములు, గొడ్ల రాజు, నర్సింహారావు, బిక్కులాల్, ఏడుకొండలు, పువ్వాళ్ల శ్రీనివాసరావు, గురుకులం ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా రాఖీ వేడుకలు

పాల్వంచ, ఆగస్టు 31 - ప్రభాతవార్త:

రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజలందరూ అక్క తమ్ముళ్లు... అన్నా చెల్లెళ్లు, మిత్రులు ఆత్మీయతతో అభిమానంతో ప్రేమానురాగాలతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ పండుగను చక్కగా సంతోషంగా జరుపుకుంటున్నారు. పాల్వంచ చాంబర్ ఆఫ్ కామర్స్ చలువాది ప్రకాష్ రాఖీ పౌర్ణమి సందర్భంగా అందరూ ప్రేమతో ఆత్మీయతతో బందాలు పెంచుకొని మెలగాలని ఆశీర్వదించారు. అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## బ్రహ్మకుమారీలు ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

పాల్వంచ, ఆగస్టు 31 - ప్రభాతవార్త:



అన్నా చెల్లెళ్ల అనురాగ బంధానికి, అక్కా తమ్ముళ్ల ఆప్యాయత బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సంఘం నుంచి బ్రహ్మకుమారీలు టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణకు రాఖీలు కట్టారు. పాల్వంచలోని ఆయన నివాసానికి వెళ్లి బొట్టు పెట్టి హారతిచ్చి రాఖీలు కట్టారు. ఈ సమాజంలో అందరూ సోదర సోరీ భావంతో మెలగాలని ఎడవల్లి అన్నారు. కాంగ్రెస్ ఓబీసీ నాయకుడు బీఎన్ చారీ, చంద్రగిరి సత్యనారాయణ, సాంబయ్యతో పాటు మెడికల్‌షాపు భాను తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన

కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:



హెచ్ఎంఎస్ కొత్తగూడెం ఏరియా బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో ఆదినాయకత్వం ఆదేశానుసారం ఏరియాలో మైన్స్, డిపార్ట్‌మెంట్‌లలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జేబీసీసీఐలో జరిగిన ఒప్పందం ప్రకారం 23 నెలల ఒప్పంద బకాయిలను ఈ నెల జీతంతో పాటు చెల్లించాలని సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని, కానీ మేనేజ్‌మెంట్ ఇప్పటి వరకు కూడా ఎటువంటి ప్రకటన విడుదల చేయకుండా మౌనం వహించడం జరుగుతుందని, దీనిని హెచ్ఎంఎస్ తీవ్రంగా కండిసూనత ఏరియల్ బకాయిలతో పాటు లాభాల వాటా 700 కోట్ల రూపాయలను ఈ నెల జీతంతో పాటే చెల్లించాలని హెచ్ఎంఎస్ పరంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ఆసీఫ్, శ్రీనివాస్, అస్గర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవకు రాఖీ కట్టిన పద్మ

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 31 - ప్రభాతవార్త:



రక్షాబంధన్ సందర్భంగా అన్నలకు తమ్ముళ్లకు ఎంపీటీసీ కొల్లు పద్మ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా వనమా రాఘవేందర్‌రావును తన అన్నలా భావించి ప్రతీ ఏడాది రాఖీ కట్టడం ఆనవాయితీ. ఇందులో భాగంగా గత 24 ఏళ్లుగా ప్రతీ ఏడాది తన సొంత అన్నలాగా దేవుడిగా భావించి వనమా రాఘవకు తాను రాఖీ కడుతున్నట్లు చెప్పారు. అదే విధంగా సంపత్ క్లాత్ అధినేత బోగా శ్రీనివాస్‌కు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ వట్టికొండ సాంబశివరావుకు, శ్రీనివాస్, తన తమ్ముడు సురేష్, గోవింద్, మధులకు రాఖీలు కట్టారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు రాఖీలు కట్టిన సీతారాంపురం మహిళలు

ములకలపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :



రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన మహిళలు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు రాఖీలు కట్టి తమ అభిమానం, అనురాగాన్ని చాటుకున్నారు. దమ్మపేట మండలం తాటి సుబ్బన్నగూడెంలోని ఎమ్మెల్యే మెచ్చా నివాసానికి వెళ్లి సీతారాంపురం మహిళలు రాఖీలు కట్టారు. అదేవిధంగా మండలవ్యాప్తంగా గ్రామాల్లో అన్నదమ్ములకు అక్కలు, చెల్లెళ్లు రాఖీలు కట్టి సోదర ప్రేమను చాటుకున్నారు. దీంతో మండలంలో రాఖీ పండుగ సందడి కనిపించింది.

## పోలీస్ అధికారులకు రాఖీలు కట్టిన వీహెచ్‌పీ కార్యకర్తలు

పాల్వంచ, ఆగస్టు 31 - ప్రభాతవార్త:

జిల్లాలోని పాల్వంచ పట్టనంలో గురువారం రక్షాబంధన్ సందర్భంగా పాల్వంచ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పాల్వంచ పట్టణంలో ఉన్నటువంటి డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రాజ్‌కుమార్, ఎస్సై రాము, పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టారు. నీవు నాకు రక్షా... నేను నీకు రక్షా... మనిద్దరం దేశానికి ధర్మానికి రక్ష అనే నినాదంతో రక్షాలు కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు కోమటినేని నాగమణి, జిల్లా కార్యదర్శి గంగాధరి సీత, జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ వింజమూరి మురళీకృష్ణమాచార్యులు, భూక్యా మోహన్, తోట లక్ష్మీ, జైన్ కుమార్‌లు ఉన్నారు.







# ఆత్మీయంగా రక్షాబంధన్

**- ఆనందోత్సవాల నడుమ**

**రాఖీపౌర్ణమి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 ః**

మణుగూరు మండలంలో రాఖీపౌర్ణమి పండుగను ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. అత్యంత ఆత్మీయంగా అన్నాచెల్లెల అనుబంధానికి ప్రత్యేకమైన రక్షాబంధన్‌ను ఎంతో ఆనందోత్స వాలతో జరుపుకున్నారు. సుదూరప్రాంతాల నుంచి సోదరిలు వచ్చి సోదరులకు రాఖీలు కట్టి తమ ఆప్యాయత, ప్రేమానురాగాలను తెలిపారు. అన్నలకు చెల్లెల్లు రాఖీలు కట్టి ఆశీస్సు లు అందుకున్నారు. ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు తన సోదరిలతో పాటు మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి రాఖీలు కట్టారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లుకు తన సోదరిలు రాఖీలు కట్టి ఆశీస్సు లు అందుకున్నారు. మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డికి మున్సిపాలిటీ సిబ్బంది, భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావుకు మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వవిప్ రేగా కాంతారావు సతీమణి సుధారాణి మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



# 200 మందితో ఎమ్మార్పీఎస్ నేత భాస్కర్‌మాదిగ బీఆర్ఎస్‌లో చేరిక



**నేలకొండపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్తః**

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు యాతాకుల భాస్కర్‌మాదిగ నాయకత్వంలోదాదాపు 200మంది ఎమ్మార్పీఎస్ శ్రేణులు గురువారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్ నందు మంత్రి హరీష్‌రావు, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి మంత్రి హరీష్‌రావు, ఎంపి నామా నాగేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మార్పీఎస్‌కు రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. అంతకు ముందు నేలకొండపల్లి నుంచి యాతాకుల భాస్కర్‌మాదిగ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు వాహనాలలో హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌కు ర్యాలీగా తరలి వెళ్ళారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సిఎం కేసిఆర్ దళితుల అభ్యున్నతి కోసం చేస్తున్న కృషికి ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ మాదిగతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కోరేపల్లి శ్రీనివాస్ మాదిగ, ఉమ్మడి జిల్లా యువసేన అధ్యక్షుడు జే.నరేష్‌మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి సగరంత్రి కోటేశ్వరరావు, బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి దసారి సతీష్‌యాదవ్, మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్ జేఆర్ కుమార్‌తో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, నాచేపల్లి, మంగాపురంతండా, అమ్మగూడెం గ్రామాల సర్పంచ్‌లు మందడి రాజేష్, భూక్య సుధాకర్, గండు సతీష్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహారావు, కొండాకనకప్రసాదు, కుక్కల సామేలు, నల్లాని మల్లిఖార్జునరావు, దాసరి ఉదయ్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## జాన్సన్‌కిడ్స్‌లో ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త**

జాన్సన్ కిడ్స్ పాఠశాలలో గరువారం రక్షాబందన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు తమ తోటి తరగతి విద్యార్థులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. రక్షబందన్ ఉత్సవంతో పాఠశాలలో ఆనందోత్సవాలు వెల్లివిరిసాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సౌభాగ్య మాట్లాడుతూ.. సోదర ప్రేమకు రాఖీలు ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. పండగల్లో రక్షబందన్‌కి ప్రముఖ స్థానం ఉందన్నారు. సోదరీ సోదరుల మధ్య దృడమైన విశ్వాసాన్ని నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తుమ్మలను కలిసిన నేలకొండపల్లి బిఆర్ఎస్ నేతలు

**నేలకొండపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్తః**

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం గండుగులపల్లిలోని ఆయన నివాసం నందు నేలకొండపల్లి మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, తుమ్మల అనుచరులు వెళ్ళి కలిసారు. తుమ్మల వెంటే తాము ఉంటామని, పాలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తుమ్మల తోనే సాధ్యమని, తుమ్మల ఏనిర్ణయం తీసుకున్నా తాము వెన్నంటే ఉంటామని వారు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలంకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, తుమ్మల అనుచరులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కడియాల శ్రీనివాసరావు, ముత్తినేని వీరయ్య, గూడవల్లి రామబ్రహ్మం, దగ్గుల అంజిరెడ్డి, మైసా



శంకర్, గుడిపాటి ముక్కంటి, కొమ్మూరి నరేష్, కోనేరు కిశోర్, లక్కం ఏడుకొండలు, మహేష్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, నర్రా పూర్ణ, మంకెన వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, బాలాజీ. యడవల్లి సైదులు, సాగి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## రేపు ప్రియదర్శినిలో జాబ్‌మేళా

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 31 - ప్రభాతవార్త:**

పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం మ్యూజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్:మేళా నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కాటేపలిలన నవీన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా జాబ్‌మేళా బ్రోచరన్‌ను గురువారం కళాశాలలో జిల్లా ఉపాధి కల్పన అధికారిణి విజేత చేతుల మీదుగా ఆవిస్కరింపజేశారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జాబ్‌మేళాకు సకాలంలో హాజరుకావాలని కోరారు. డైరెక్టర్ రామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ నయీంపాషా, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సీపీఐ కార్యాలయంలో రాఖీ వేడుకలు

**కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:**



జిల్లాకేంద్రంలోని స్థానిక సీపీఐ శేషగిరిభవన్ కార్యాలయంలో రాఖీ వేడుకలు గురువారం జరిగాయి. అనుబంధాల పండుగ రాఖీ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య, అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ మద్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ నాయకులు ఆయనకు రాఖీలు కట్టారు. పండుగ విశిష్టను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాస్‌రెడ్డి, గోనె సురేష్, రత్నకుమారి, గోనె మణి, సత్తెనపల్లి విజయలక్ష్మీ, ధనలక్ష్మీ, మద్దెల విజయలక్ష్మీ, పుట్టి భాగ్యలక్ష్మీ, షమీం, జ్యోతి, రమ పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్లలకు పెద్దన్న సీఎం కేసీఆర్ : వనమా

**కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:**



పేదింటి ఆడపిల్లలకు పెద్దన్న సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అభివర్ణించారు. రాఖీ పండుగ సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తున్నాయన్నారు. చుంచుపల్లి, కొత్తగూడెం మున్సిపాలిటీకి సంబంధించి సుమారు రూ.60 లక్షలు విలువైన చెక్కులను స్వయంగా ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, తహసీల్దార్ పుల్లయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(మార్కెటింగ్) దేవేందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో జీఎం(మార్కెటింగ్) దేవేందర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బొగ్గుకు డిమాండ్ బాగాఉందని, నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని అందించేందుకు అందరూ సమిష్టిగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(మార్కెటింగ్) టి.శ్రీనివాస్, మణుగూరు ఓసీ పీవో బి.శ్రీనివాసచారి, ప్రాజెక్టు మేనేజర్ బి.రాజేశ్వరరావు, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్, డీజీఎం నర్సింహస్వామి, వెల్ఫేర్ ఆఫీసర్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తుంది

-కర్ణాటకలో మాదిరిగా తెలంగాణలో కూడా కాంగ్రెస్ పాలన వస్తుంది

-కాంగ్రెస్ గెలుపు కోసం మహిళలంతా కదలాలి

-పిసిసి అధికార ప్రతినిధి సంధ్యారెడ్డి




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

కర్ణాటకలో మాదిరిగానే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని తెలంగాణ పిసిసి అధికార ప్రతినిధి క్రమం పార్లమెంట్ ఇన్చార్జి సంధ్యారెడ్డి అన్నారు. గురువారం ఆమె ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడగానే అమలు చేస్తుందని, అదే పద్ధతిలో తెలంగాణలో కూడా ఇచ్చే వాగ్దానాలను తమ ప్రభుత్వం రాగానే కచ్చితంగా అమలు చేసి తీరుతుందని ఆమె స్పష్టం చేశారు. మహిళలంతా ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి కదలాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ గానీ రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న బీఆర్ఎస్ గాని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆమె ఆరోపించారు. రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితర నాయకుల సారథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో అనేకమంది తమ పార్టీలో చేరుతున్నారని, కాంగ్రెస్ ద్వారా ఈ రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పీసీసీ సభ్యులు మొహమ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు పుచ్చకాయల వీరభద్రం, కాంగ్రెస్ మున్సిపల్ కార్పొరేటర్లు పాల్గొన్నారు.







## రోడ్డు విస్తరణ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం పట్టణం లోని ఈనాడు ఆఫీస్ నుండి పుట్టకోట అండ్ రుద్రమకోట వరకు 3.5 మీటర్ల రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ రూ. 7.40కోట్లతో సుడానిధులతో నిర్మిస్తున్నటువంటి రోడ్డు విస్తరణ పనులను గురువారం కమిషనర్, సుడా చైర్మన్ కాంట్రాక్టర్ సీతయ్యతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. కోయ చిలక నుండి సుడా పార్క్ వరకు 7 కోట్ల సుడా నిధులతో రోడ్డు విస్తరణ పనులను కమిషనర్, సుడా చైర్మన్, ఆఅండ్‌బి ఈఈ శ్యామ్‌ప్రసాద్ కలిసి పరిశీలించారు. అదేవిధంగా సుడా పార్క్‌నీ పరిశీలించి పార్కులో పెరిగినటువంటి పిచ్చి మొక్కల్ని తొలగించి మొక్కలు అన్నిటినీ సంరక్షించాలని ఆదేశించడం జరిగింది. అంతే పార్క్ మెయింటినెన్స్ సక్రమంగా చేయాలని, సెలవలు రోజుల్లో స్కూల్ పిల్లలు వచ్చి ఆడుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓని అధికారులను ఆదేశించడం జరిగింది.





## పోలీస్ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏసీపీలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం టౌన్ ఏసీపీగా ఎస్వీ హరికృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా పివి గణేష్, సిఔ క్రైమ్ రికార్డు బ్యూరో ఏసీపీగా ప్రసన్న కుమార్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏసీపీగా కే.శంకరయ్య, బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో(డీపీఒ) పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

సహోదర భావానికి ప్రతీక అయిన రక్షా బంధన్(రాఖీ పండుగ) పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం వీడీఓస్ కాలనీలోని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు సోదరభావంతో జరిగాయి. నగర పార్టీ ఆధ్వర్యంలో మహిళ కమిటీ సోదరీమణులు పాల్గొని పలువురికి రాఖీ కట్టారు. తమ సోదరీమణులకు ఏ ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడతామని సోదరులు భరోసాను అందించడం, అక్కా, చెల్లెళ్ళ రక్ష తమ గురుతర బాధ్యత అనే కర్తవ్యాన్ని రక్షాబంధన్ గుర్తు చేస్తుందని నగర మహిళా కమిటీ సభ్యులు అన్నారు. సోదరభావంతో, ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే ఈ వేడుక భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారమని అన్నారు. రాఖీ పౌర్ణమి వేడుక ప్రజల నడుమ సహోదర భావాన్ని మరింతగా పెంపొందించాలని ఆకాంక్షించారు. సుడా చైర్మన్ విజయ్‌కుమార్, టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మంత్రి పీఏ రవికిరణ్‌లకు మేయర్ పునుకొల్లు నీరజ, కొల్లు పద్మ, కొలనుపాక రమాదేవి, షకీన, సల్మా తదితరులు రాఖీ కట్టారు. అనంతరం బ్రహ్మకుమారీ సోదరిమణులు ఖమ్మం సుడా కార్యాలయంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌కి రాఖీ కట్టారు.

## విద్యార్థులందరికి ఓటు హక్కుపై అవగాహన కల్పించి ఓటర్లుగా నమోదుచేయాలి

-స్థానిక ప్రిన్సిపల్స్‌ను ఆదేశించిన మున్సిపల్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం పట్టణంలోని స్థానికంగా ఉన్నటువంటి కళాశాలల ప్రిన్సిపాలతో మున్సిపల్ కమిషనర్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారి వారి కాలేజీల్లో 18 నుండి 19 సంవత్సరాల మధ్య ఉన్న విద్యార్థులకీ ప్రత్యేక శ్రద్ధ చూపించి వారిని ఓటర్లుగా నమోదు చేయాలని తెలియజేస్తూ మిగిలిన విద్యార్థులలో ఎవరికైతే హక్కు లేదో వారిని ఓట్లుగా చేర్పించాలని తెలియజేశారు. ప్రతి కాలేజ్ నందు పదిమంది క్యాంపస్ అంబాసిడర్లును నియమిస్తూ వారిపై ఇద్దరు చురుకైన అధ్యాపకులను నియమిస్తూ వారి వివరాలను తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. కొత్తగా ఓటు కోసం అందిన దరఖాస్తులను 2.9.2023, 3.9.2023 లోపు వారి కాలేజీలో హాజరగు బిఎల్ఓలకి అందజేయాల్సిందిగా తెలియజేశారు. లేనియెడల ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలోని ఎలక్షన్ వింగ్‌లో అందజేయాలని సూచించారు.

## ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

రాఖీ పౌర్ణమి సందర్భంగా ఖమ్మం స్థానిక రామాలయంలో(ప్రభాష్ టాకీస్ రోడ్డు) నందు నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులచే మార్కండేయ స్వామికి పూజ చేశారు. తర్వాత శ్రీ గాయత్రి దేవి వేద మంత్రోచ్చారణతో నూతన జంధ్యాలను పురుషులు స్వీకరించారు. తర్వాత మహిళలచే రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలకీ బ్లౌజ్ పీస్‌లు, పురుషులకు కండువాలు పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి బీఏ ఎల్ఎల్‌బీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కవర్తపు మురళి మాట్లాడుతూ.. ఇలా కుల బంధాలు అందరూ ఒక చోట చేరి ఈ కార్యక్రమాన్ని చేసుకోవడం వల్ల భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను తెలియపరచి కొనసాగించిన వాళ్లమవుతామని అన్నారు. ఇలాగే మనందరం కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని కోరారు. తర్వాత తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పెం డెం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి బండారు శ్రీని వాస్, యువజన విభాగ అధ్యక్షులు పులిపాటి సంపత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చందా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణికి రుణపడి ఉంటాం

- ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 : సింగరేణి సంస్థకు రుణపడి ఉంటామని ఏరియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రతిసంవత్సరం గ్రీవెన్స్ రెడ్రస్ అండ్ రోల్ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఫర్ ఇండస్ట్రీస్ పీస్ ప్రోగ్రాం కోసం సింగరేణి కాలరీస్ కంపెనీ టూర్ ప్రోగ్రాం నిర్వహిస్తుందన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున 15మందిని శిక్షణా తరగతులకు పంపించడం



జరిగిందన్నారు. ఈ ప్రోగ్రాంకు మణుగూరు ఏరియా నుంచి బూర్గుల వెంకటరత్నం, పీకా శంకర్లు ఒడిశాలోని పూరి గాంధీ లేబర్ ఫౌండేషన్లో ఈ నెల 21 నుంచి 26వరకు నిర్వహించిన శిక్షణా తరగతులలో పాల్గొన్నామన్నారు. ప్రత్యేకంగా సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.శ్రీధర్కు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతుల మీదుగా సీఎం సహాయనిధి నుంచి మంజూరైన లబ్ధిదారులు కె.సావిత్రి రూ.34,500, ఎన్.నాగేంద్రబాబు రూ.30,000, కీర్తి రూ.5,000 ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ రేగాను కలిసిన ఆర్అండ్బీ ఈఈ వెంకటేశ్వరరావు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆర్అండ్బీ ఈఈ వి.వెంకటేశ్వరరావు కలిశారు. ఇటీవల భద్రాచలం డివిజన్ ఈఈగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా ప్రభుత్వవిప్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రచార కరపత్రాల ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ ప్రజలారా ఆలోచించండి మళ్లీ మీ రేగాను ఆశీర్వదించండి అని ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం, పినపాక, బూర్గంపాడు, గుండాల మండలాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*అశ్వాపురం, ఆగస్టు31, ప్రభాతవార్త.*



రక్షాబంధన్ వేడుకలు గురువారం కుల మతాలకతీతంగా మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. దూరప్రాంతాలలోవున్న అన్నాదమ్ముళ్ళకు రాఖీలు కట్టేందుకు అక్కాచెల్లెళ్ళు వేకువజామునుండే బయలుదేరి వెళ్ళారు. ఎంపీపీ ముత్తినేని సుజాత ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయానివెళ్ళి శీనన్నకు, డిసిసిబి డైరెక్టర్ తుక్కారి బ్రహ్మయ్యకు రాఖీలుకట్టి ఆశీర్వాదం పొందారు. మహిళా ప్రజాప్రతినిధులు మణుగూరులోని ఎమ్మెల్యే రేగా క్యాంపు కార్యాలయానికివెళ్ళి ఆయనకు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయాలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్రెడ్డి, శీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు, వేములపల్లి రమేష్, మొర్సినేని చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల చెరువుకు లష్కర్లు నియామకం

*అశ్వాపురం, ఆగస్టు31, ప్రభాతవార్త.*

మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువుకు రాష్ట్రప్రభుత్వం ఇద్దరు లష్కర్లను నియమించింది. ఇటీవల జరిగిన వీఆర్ఏల సర్దుబాటులో భాగంగా పినపాకకు చెందిన వీఆర్ఏలు బోడ వెంకటేశ్వర్లు, వ ంటగాని సర్వేశ్వరరావును నియమించింది. లష్కర్ల సేవలను వినియోగించుకోవాలని మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆయకట్టు రైతులకు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

*కరకగూడెం, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చొప్పాల గ్రామానికి చెందిన తోలెం మల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. మల్లమ్మ దశదిన ఖర్మలకు ఆర్థిక స్తోమత లేక పోకపోవడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు 10 వేల రూపాయలు. అదే గ్రామానికి చెందిన ఉద్యోగస్తులు 10 వేల రూపాయలు మొత్తం 20 వేల రూపాయలు ఆర్థిక సాయం గురువారం మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తోలెం నర్సయ్య, జివ్వాజి సమ్మయ్య, ఎట్టి నర్సయ్య, తోలెం వీరాస్వామి వెంకన్న, సమ్మయ్య, ముత్తయ్య, రాంబాబు, రమేష్ తధిరలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలను ఆదుకుంటాం

*పెద్దవంగర, ఆగస్టు31, ప్రభాతవార్త*



కాంగ్రెస్పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. మండలంలోని ఉప్పరగూడెంలో ఇటీవల మరణించిన జిలుకర పుల్లయ్య, బయన సమ్మక్కల కుటుంబాలకు నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి ఆదేశాల మేరకు గ్రామపార్టీ అధ్యక్షుడు దుంపల ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఆర్థికసాయం చేశారు. కాంగ్రెస్పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దుంపల శ్యామ్, గద్దల వెంకన్న, ముసుకు శోభన్, శ్రీరామ్సాంబయ్య, రామానుజం, వేముల ప్రభాకర్, వేముల యాకన్న, అశోక్, శేషిరెడ్డి, దుంపల అశోక్, మణి, విక్కి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిందితునికి 20 ఏండ్లు జైలు శిక్ష

*నెల్లికుదురు, ఆగష్టు 31, ప్రభాతవార్త*

మండలంలోని జామతండలో గత సంవత్సరం మైనర్ బాలికను అత్యాచారం చేసినందుకుగాను నిందితుడు గుగులోతు లచ్చిరాంకు న్యాయస్థానంలో 20 ఏండ్లు జైలు శిక్ష పడినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ....కేసును నడిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె పద్మాకర్రెడ్డి, కోర్టు సిడిఓ ఎం నరేందర్, ఎన్ శ్రీనివాసరావు, ఇన్వెస్టిగేషన్ అధికారులు ఎ రఘు డిఎస్పీ తొర్రూరు, నెల్లికుదురు ఎస్సై క్రాంతి కిరణ్, సిఐ సత్యనారాయణ, తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వరబాబులను జిల్లా ఎస్పీ చంద్రమోహన్ అభినందించినట్లు తెలిపారు.

## మునిగలవీడులో వృక్షాబంధన్ : సర్పంచ్ నవీన్రావు

*నెల్లికుదురు, ఆగష్టు 31, ప్రభాతవార్త*

మండలంలోని మునిగలవీడు గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా రక్షబంధన్తోపాటు వృక్షాబంధన్ ప్రత్యేక కార్యక్రమంతో మొక్కలకు రాఖీలు కడుతూ వృక్షాబంధన్ను నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ నల్లాని నవీన్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రక్షబంధన్తో అన్నచెల్లెల్ల, అక్కాతమ్ముల్ల బంధం ముడిపడి ఉందని, సృష్టిలోని ప్రతి ప్రాణికి జీవవాయువు (ఆక్సిజన్) అందించే మొక్కలు అంతే ముఖ్యమని భావించిన తాము గత కొన్ని సంవత్సరాలుగా మొక్కలు నాటడంతోపాటు సంరక్షించుకోవడం వంటి కార్యక్రమాలపై దృష్టి పెడుతూనే, రక్షాబంధన్ రోజు, మొక్కలకు ప్రాముఖ్యత ఇస్తు వృక్షాబంధన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు భూక్య సూర్యప్రకాష్, వార్డు సభ్యులు బొల్లికొండ శ్రీలతయాకన్న, బైన రమేష్, కోఆప్షన్ సభ్యులు బైన ఎల్లయ్య, ముఖేష్, ఎస్ఎంసీ చైర్మెన్ బాలరాజు, సీనియర్ నాయకులు మల్లయ్య, ఎల్లయ్య, వనప్రేమికుడు కొమ్మనబోయిన యాకమల్లు, సీతారాములు, ఉపేందర్, నాగరాజు, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో ఘనంగా రాఖీ వేడుకలు

**- కలెక్టర్‌కు రాఖీ కట్టిన మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి**



*మహబూబాబాద్, ఆగస్టు31, ప్రభాతవార్త*
మహబూబాబాద్ జిల్లాలో రాఖీ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో మహిళ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో రాఖీ పండుగను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శశాంకకు మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి రాఖీ కట్టి అన్నచెల్లెల అనుబంధాన్ని చాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డేవిడ్, ఇతర జిల్లా అధికారులకు జిల్లాకు చెందిన మహిళ అధికారిణిలు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలకు రక్షణగా నిలువాలనే గొప్ప ఉద్దేశ్యంతో రాఖీ పండుగ ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా అన్నాచెల్లెల బంధంతో తోడబుట్టిన రుణం తీర్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. దీంతో సమాజ సంస్కృతి సాంప్రదాయాలతో విలసిల్లుతుందన్నారు. కుల,మతాలకు అతీతంగా రాఖీ పర్వదినాన్ని జరుపుకోవడం గొప్ప విషయం అని ఇది ఎంతో ఆనందదాయకమన్నారు. కుటుంబ సభ్యులందరు ఒక్కదగ్గరకు చేరుకోవడంతో పండుగవాతావరణం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ నాగవాణి, మహిళ శిశుసంక్షేమ అధికారి హైమావతి, వ్యవసాయ శాఖ అధికారి ఛత్రునాయక్, ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, ఉపాధికల్పన అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాలసీదారులే మా దేవుళ్లు-నేటి నుండి జీవితభీమా వారోత్సవాలు

**-సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు**



*మహబూబాబాద్, ఆగస్టు31, ప్రభాతవార్త*
పాలసీదారులే మా దేవుళ్లు అని మహబూబాబాద్ బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. భారతీయ జీవిత భీమా సంస్థ 66సంవత్సరాలు పూర్తిచేసుకొని 67వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా నేటి నుండి ఏడురోజుల పాటు మహబూబాబాద్ జీవితభీమా సంస్థ కార్యాలయంలో వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చిన మొదటి పాలసీదారునితో జ్యోతి ప్రజ్వలన చేయడం విశేషం. గురువారం ఆయన మాట్లాడుతూ.. 1956లో 240కంపెనీల అన్నింటినిక కలిపి ఆనాటి కేంద్ర ప్రభుత్వం జాతీయం చేయడం జరిగిందని అదే జీవితభీమా సంస్థగా ఏర్పడింది. చిన్నమొత్తంలో పెట్టుబడి పెట్టి ఇప్పుడు కొన్ని లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందన్నారు. పాలసీదారునికి ప్రతి రూపాయి కూడా లెక్కచెప్పడం జరుగుతుందని, దీనంతటికి కారణం జీవితభీమాపై ప్రజల్లో ఉన్న నమ్మకం. ఆనాటి నుండి పుట్టగోడుగుల్లా పుట్టుకొచ్చిన ఎన్నో ప్రైవేట్ కంపెనీలు జీవితభీమా సంస్థతో పోటీపడలేకపోయాయని అన్నారు. ఆయా కంపెనీలతో పోల్చుకుంటే జీవితభీమాసంస్థలో క్లైమ్‌లు ఎక్కువగా చెల్లించడం జరుగుతుందన్నారు. తద్వారా ప్రజలకు నమ్మకం ఏర్పడిందని దీంతో వ్యాపారం లక్షల కోట్లకు పెరిగిపోయిందన్నారు. పాలసీదారులు, ఏజెంట్ మిత్రులు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అన్నాచెల్లల అనురాగానికి ప్రతీక రాఖీ



*మరిపెడ, ఆగస్టు31, ప్రభాతవార్త*
శ్రావణ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మరిపెడ మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రజలు గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. అన్నాచెల్లెలు, అక్కాతమ్ముళ్ల అప్యాయతా అనురాగాలకు గుర్తుగా కుల,మత, వర్గ ప్రాంతాలకు అతీతంగా నిలిచే రాఖీ పండుగను చిన్నాపెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా జరుపుకున్నారు. నీకు నేను రక్ష - నాకు నువ్వు రక్ష మనమిద్దరం కుటుంబానికి, దేశానికి రక్ష అంటూ సొదరి సోదరిమణులు రాఖీలు కట్టుకొని ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. కొందరు అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు ఏకంగా హెల్మెట్‌లను బహుమానంగా ఇచ్చి క్షేమంగా ఉండాలని, కుటుంబానికి రక్షణగా ఉండాలని కోరుకున్నారు. ఉదయం నుండి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు నిర్వహించారు. భక్తులు దేవతామూర్తులను దర్శించుకొని తరించారు. రాఖీ పండుగ సందర్భంగా మున్సిపాలిటి కేంద్రంలోని వస్త్ర, స్వీట్ దుకాణాలు కిటకిటలాడాయి. ప్రధాన కూడళ్లలో మహిళలు బస్సుల కోసం గంటలతరబడి వేచిచూశారు. బంధాలు అనుబంధాలు కనుమరుగవుతున్న ఈ రోజుల్లో రక్షాబంధన్ కుటుంబాలన్నింటిని ఒకచోట చేర్చి మమతలు పంచుకునేలా చేస్తుంది. వచ్చిపోయే బంధువులతో కుటుంబాలలో ఒక పండుగ వాతావరణం నెలకొంది.

# ఓటర్లు తమ ఓటును పరిశీలించుకోవాలి



*మహబూబాబాద్, ఆగస్టు31, ప్రభాతవార్త*
జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్‌లిస్టు ప్రదర్శించడం జరుగుతుందని ఓటర్లు తమ ఓటుహక్కును తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టరేట్ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో 20మంది వరకు 18సంవత్సరాల యువ ఓటర్లు తప్పనిసరిగా ఉంటారని సెప్టెంబర్ 2,3వ తేదీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులను విస్తృతంగా ప్రచారం చేసి నమోదు చేయాలన్నారు. ఓటువేయలేని పరిస్థితిలో ఉన్న దివ్యాంగులను గుర్తించి మార్కింగన చేపట్టాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను బ్యానర్లు ముద్రించి విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. అధికారులు ప్రతిరోజు ఒక కళాశాలలో కార్యక్రమం చేపట్టి ఓటుహక్కు విశిష్టతను తెలియజేస్తూ 18సంవత్సరాల నిండిన యువత ఓటుహక్కు వినియోగించుకునేలా నమోదు చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై గ్రామాల్లో విస్తృ ప్రచారం చేయాలని ఓటుహక్కు తీరును తెలుసుకునేందుకు వివిప్యాట్‌ల ద్వారా ఓటు వేయించాలని డిపిఓకు సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదుకు ఏర్పాటు చేసిన క్యాంపులలో వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి నర్మద, ఆర్‌డిఓ నర్సింహరావు, తహశీల్దార్, ఎంపిడివోలు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో సుదర్శనహోమం

*మహబూబాబాద్ కల్చరల్, ఆగస్టు31, ప్రభాతవార్త*
జిల్లాకేంద్రంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో గురువారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సుదర్శనహోమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబాయ్ లక్ష్మినారాయణచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుదర్శనహోమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సుదర్శనహోమం ప్రతి పౌర్ణమికి దేవాలయంలో నిర్వహించడం జరుగుతుందని హోమంలో పాల్గొనాలనే ఆసక్తి కలిగిన భక్తులు ఆలయంలో సంప్రదించాలని తెలిపారు.

## జీవో 59ప్రకారం స్థల క్రమబద్ధీకరణ చేసుకోవాలి



*మహబూబాబాద్, ఆగస్టు31, ప్రభాతవార్త*
రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీవో 59ప్రకారం 125గజాలకు పైగా స్థలం ఉన్నవారు క్రమబద్ధీకరణ తప్పక చేసుకోవాలని నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం 125గజాలకు పైగా ఉన్న వారు ఇంటికి, ఖాళీ స్థలానికి వేరువేరుగా ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. 125గజాలకు పైగా ఉన్న స్థలాలకు రుసుం చెల్లించే విధంగా ఆ ప్రాంతంలో ఉన్న ధరలను పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా నిర్ణయించిన ధరలను మాత్రమే మూడు విడతల్లో చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినందున సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అందుకు మున్సిపల్ కౌన్సిలర్‌లు ప్రజలకు అవగాహన కల్పించి చెల్లింపులకు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో అలివేలు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ ప్రసన్నరాణి, తహశీల్దారు ఇమ్మానియెల్, కౌన్సిలర్ మార్నేని వెంకన్న, డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు లేనిదే మానవ మనుగడ లేదు



*మహబూబాబాద్ నెహ్రుసెంటర్, ఆగస్టు31, ప్రభాతవార్త*
చెట్లు లేనిదే మానవ మనుగడ సాగదని హరితమిత్ర అవార్డు గ్రహీత, వనప్రేమికుడు ధైద వెంకన్న అన్నారు. గురువారం రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజాహృదయం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ మార్నేని వెంకన్న ఇంటి ఆవరణలో చెట్లకు పసుపు,కుంకుమ పెట్టి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మార్నేని వెంకన్నతో కలిసి మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా చెట్లకు రాఖీలు కడుతూ వాటి మధ్యలో పండగును జరుపుకుంటున్నామన్నారు. తద్వారా చెట్లవల్ల ఉపయోగాలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా కృషిచేస్తున్నామన్నారు. నేడు మనం వాటిని రక్షిస్తే అవి వృక్షాలుగా ఎదిగి మనను రక్షిస్తాయని అన్నారు. చెట్లు అనేక జీవరాసులకు, మానవులకు ప్రాణవాయువు అందిస్తాయన్నారు.
నేడు మనం విరివిగా చెట్లు నాటడం వల్ల భవిష్యత్ తరాల వారికి కాలుష్యం లేని ప్రకృతిని అందించినవారం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో మార్నేని కిరణ్, కళావతి, కుమార్, చిట్టి, ముత్యాలమ్మతండా వాసులు, వడ్డెరకాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ వేడుకలు

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు31, ప్రభాతవార్త*
మండలంలోని అన్ని గ్రామాల్లో ఆనందోత్సవాల నడుమ ఘనంగా రాఖీ వేడుకలు జరుపుకున్నారు. ప్రతి ఇంట రాఖీ కట్టేందుకు ఆడబిడ్డలు వస్తుండడంతో గ్రామాల్లో పండుగవాతావరణం సంతరించుకుంది. మహిళ పుట్టింట్లో ఉన్నప్పుడు సిరిసంపదలతో వెల్లివిరిసేదని ఇప్పుడు మళ్లీ వారు రాఖీతో ఇంటికి రావడంతో సిరిసంపదలతో కూడిన మహాలక్ష్మి ఇంటికి వచ్చినట్లు ఉందని వారు ఆనందో డోలికల్లో మునిగి తేలారు. అన్నదమ్ములకు రాఖీలు కట్టిన తమ అక్కాచెల్లెలకు తమకు తోచిన విధంగా కానుకలు అందజేశారు.



## నేడు పేటలో ఎమ్మెల్యే పర్యటన

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 31 (ప్రభాతవార్త):



స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నేడు(శుక్రవారం) అశ్వారావుపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అశ్వారావుపేట పట్టణంతో పాటు మండలంలోని మల్లాయిగూడెం, అనంతారం, నారాయణపురం, బచ్చువారిగూడెం, గుమ్మడవల్లి, వడ్డెరంగాపురం, నందిపాడు, కుదుములపాడు, దురదపాడు, మొద్దులమడ, ఊట్లపల్లిలో పర్యటించి నూతనంగా నిర్మించిన అంతర్గత సిసిరోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పేటలో రక్షా బంధన్ సందడి

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 31 (ప్రభాతవార్త)

అన్నాచెల్లెళ్ళ ఆప్యాయ అనురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఉదయం నుండి పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి సోదరులకు రాఖీలను కట్టేందుకు ఒకరోజు ముందుగానే వచ్చి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించుకున్నారు. పెద్ద వారు చిన్నవారిని ఆశీర్వదించారు. ఈ నేపధ్యంలో పట్టణంలోని సందడి వాతావరణం నెలకొంది. మిఠాయి దుకాణ యజమానులు ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేసి అమ్మకాలు జరిపారు. పిల్లలు, పెద్దలు అనే తేడాలు లేకుండా అన్నయ్యలకు చెల్లెల్లు, తమ్ముళ్ళకు అక్కలు రాఖీలు కట్టి తమ ఆప్యాయ అనురాగాలను చాటుకున్నారు. దీంతో ఇళ్ళ వద్ద పండుగ వాతావరణం నెలకొంది.



## పార్టీ గెలుపుకోసం కృషిచేస్తా :జారే

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 31, (ప్రభాతవార్త



అధిష్టానం బి ఫాం ఎవరికిచ్చినా పార్టీ గెలుపుకోసం కృషి చేస్తానని శాసనసభ స్థానానికి ధరఖాస్తు చేసిననియోజకవర్గ అభ్యర్థి జారే ఆదినారాయణ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ 2014 నుండి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎటువంటి పదవులులేకపోయినా పేద ప్రజలకు అండగా వారి సమస్యలను పరిష్కరిస్తున్నానని, ఏ రోజూ పబ్లిసిటీకోసం ఆరాటపడలేదని,కానీ పోటీ ప్రపంచంలో మంచికి కూడా ప్రచారం లేకపోతే మనుగడ కష్టమని, ప్రస్తుతం పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మీడియా సహకారం కావాలని కోరారు. ఒక వేళ తనకుబి ఫాం రాకపోయినా కాంగ్రేస్ పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా తన శక్తి మేరకు కష్టపడి వారి గెలుపు కోసంకృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు బొజ్జా నాయక్,పర్సా వెంకట్, దుబ్బాకుల రాము, లక్ష్మారెడ్డి, రమణారావు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





దమ్మపేట, ఆగస్టు 31 (ప్రభాతవార్త

శ్రావణ పౌర్ణమి పురస్కరించుకొని రక్షాభందన్ వేడుకలు గురువారం దమ్మపేట మండల వ్యాప్తంగా అన్నా-చెల్లెళ్ళు, అక్కా-తమ్ముళ్ళు ఘనంగా జరుపుకున్నారు. సోదర, సోదరీమణుల అప్యాయతకు చిరునామాగా నిలిచే రాఖీలను సోదరుల చేతికి కట్టి శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు తినిపించుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చి రాఖీలు కట్టడంతో పలు ఇళ్ళల్లో పండుగ వాతావరణం నెలకొంది. కాగా కొన్నిచోట్ల రాఖీలకు బహుమతిగా పలు వస్తువులు వరస ప్రరం అందించుకోవడం నేపధ్యంలో దమ్మపేట వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సత్తుపల్లి కాంగ్రెస్ నాయకురాలు మట్టా రాగమయి, పేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు వగ్గెల పూజలు గండుగులపల్లి వెళ్ళి రాఖీ కట్టి మిఠాయి తినిపించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



దమ్మపేట, ఆగస్టు 31 (ప్రభాతవార్త):

మండలంలోని లబ్దిదారుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల సహకారంతో మంజూరి కాబడిన చెక్కును లబ్దిదారుడికి అందజేయడం జరిగింది. గురువారం మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో రూ.1.20లక్షల విలువ చేసే చెక్కును మెచ్చా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డాకుల రాజేశ్వరరావు, అబ్దుల్‌జిన్నా తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపికి రాఖీలు కట్టిన అంగన్‌వాడీ టీచర్‌లు



అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 31(ప్రభాతవార్త:

రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తికి ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం రాఖీలు కట్టారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రోజారాణి, సూపర్‌వైజర్‌లు సౌజన్య, విజయలక్ష్మిలు టీచర్‌లతో కలిసి ఎంపిపిని కలుసుకొని రాఖీ శుభాకాంక్షలు తెలిపి రాఖీ కట్టారు. అనంతరం ఎంపిపి దంపతులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భగా సిడిపిఒ మాట్లాడుతూ ఏ సమస్య ఉందని చెప్పినా వెంటనే స్పందించి మాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తిలను వారు అభినందించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నన్ను సోదరుడిగా భావించి రాఖీ కట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలు

దమ్మపేట ఏజెన్సీ ఆగస్టు 31, (ప్రభాతవార్త:

నేడ హైదరాబాదులో జరగబోయే స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు, తెలంగాణ ఆయిల్ ఫామ్ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ రావు జోగేశ్వరరావు పాల్గొననున్నారు.




## వైభవంగా అంతర్‌మందిర్‌దర్శనము



దమ్మపేటరూరల్,ఆగష్టు 31 (ప్రభాతవార్త :

పట్టణకేంద్రంలో ఉన్న శ్రీ గాయత్రీ సంజీవనీ ఆశ్రమంలో గురువారం రాఖీ పౌర్ణమి సందర్భంగా అమ్మవారి అంతర్ మందిర ధర్శనము భక్తులు వైభవంగా భక్తి శ్రద్దలతో గావించారు. ముఖ్యంగా చిన్నారులు ఉదయం 7 గంటలకే శుచి శుభ్రత తో అమ్మవారి దర్శనార్థం ఆలయానికి తరలివచ్చారు. వందల సంఖ్యలో మహిళా భక్తులు రావడంతో గాయత్రీ ఆశ్రమం కిటకిట లాడింది. వ్యవస్థాపక అధ్యక్షులు ప్రేమ్‌సుస్థిర మూర్తిజీ చిన్నారులకు ,మహిళలకు ప్రత్యేక అమ్మవారి దివ్యధర్శనమును కల్పించడం ఎంతో శ్రేష్టమని భక్తులు భావించారు.వచ్చిన మహిళా భక్తులు అమ్మవారి సన్నిధిలో పలువురికి రక్షాభంధన్ కట్టి తమ ప్రేమానురాగాలను పంచారు. కులమతాలకు అతీతంగా, భాంధవ్యాలను పెంచుకునేలా ఈ పండుగను జరుపుకుంటున్నారని మూర్తిజీ అన్నారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు.

## ఆలయాలలో ఎంఎల్‌ఏ ప్రత్యేకపూజలు



దమ్మపేటరూరల్,ఆగష్టు 31 (ప్రభాతవార్త :

హైందవ సాంప్రదాయ పండుగ ఐనటువంటి రక్షాబంధన్ ,రాఖీ పౌర్ణమి సందర్భంగా స్థానిక అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పట్టణంలోని పలు ఆలయాలలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా మల్కారం రోడ్ లోని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో అన్న ప్రసాద వితరణలో పాల్గొని భక్తులతో ముచ్చటించారు. తదుపరి గాయత్రీ ఆశ్రమంలో అమ్మవారి నిజరూప దర్శనం గావించారు. అక్కడికి వచ్చిన భక్తులతో చేతికి రక్షాబంధన్ ధరించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రాఖీ పర్వదినం సందర్భంగా భక్తులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు , ఆలయ చైర్మన్ పసుమర్తి రామభద్రరరావు, సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు,ఉపసర్పంచ్ దారా యుగంధర్, చిట్టిబాబు, యార్లగడ్డ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్థిక సహాయం

దమ్మపేట ఏజెన్సీ ఆగస్టు 31, (ప్రభాతవార్త:

ఆర్థికంగా వెనుకబడినటువంటి ఆర్యవైశ్యులకు శ్రీ వాసవి ఆర్యవైశ్య విద్యా, వివాహాల ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయబడుతుందని పేద ఆర్యవైశ్యులు దరఖాస్తు చేసుకోవాలని, జిల్లా ఆర్యవైశ్య సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ ధార మల్లికార్జునరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, కొత్తగూడెం, చండ్రుగుండ, ములకలపల్లి, దమ్మపేట, బూర్గంపాడు, లక్ష్మీ దేవిపల్లి, మంచుపల్లి, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద ఆర్యవైశ్య విద్యార్థులు సెప్టెంబర్ 2వ తేదీ నుండి 10వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొనారు. పేద ఆర్యవైశ్యులకు ఆర్థికంగా సహాయం చేయడమే ఈ ట్రస్టు ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఇతర వివరాలకు 9848183504, 9848723131, 9848071423, 9290875392 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## కామేపల్లి పిహెచ్‌సిలో సాధారణ ప్రసవం



**కామేపల్లి, ఆగస్టు 31 (ప్రభాతవార్త):** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం జరిగిందని డాక్టర్ నెల్లూరి చందన గురువారం తెలిపారు. గోపాలపురం కు చెందిన జి.కావేరికి పురిటి నొప్పులు రావడంతో కాన్పు నిమిత్తం స్థానిక వైద్యశాలను సంప్రదించగా సాధారణ ప్రసవం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తల్లికి కెసిఆర్ కిట్టును అందించి బిడ్డకు అవసరమైన టీకాలను ఇవ్వడం జరిగిందన్నారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

## వరంగల్ బస్‌స్టేషన్ నూతన నిర్మాణానికి వెంటనే చర్యలు

### ఆర్టీసి ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** వరంగల్ బస్‌స్టేషన్‌ను అధునాతనంగా నిర్మించడానికి గాను వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని కుడా వైస్ చైర్మన్, జీడబ్ల్యుఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కుడా, ఆర్టీసి అధికారులతో కలిసి వరంగల్ బస్‌స్టేషన్ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఆధునిక విధానాలు, హంగులు, ప్రయాణికులకు వసతి, సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ వరంగల్ బస్‌టర్మినల్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ప్రస్తుతమున్న బస్‌స్టేషన్‌కు ప్రత్యామ్నాయంగా ఎస్ఎస్ఎంఎం క్లబ్ ఎదురుగా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లను వెంటనే మార్చి బస్సుల రాకపోకలు నిర్వహించుకోవాలని ఆర్టీసి ఆర్ఎంను సూచించారు. మార్చిన వెంటనే పాత భవనాన్ని కూల్చివేసే టర్మినల్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. తాత్కాలిక బస్‌షెల్టర్ల వద్ద ప్రయాణికులకు మౌళిక సదుపాయాలైన విద్యుత్, మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు చేయాలని కుడా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుడా పి.వో అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు, ఆర్టీసి వరంగల్ రీజనల్ మేనేజర్ వి.శ్రీలేఖ, డీఈ సుధాకర్, వరంగల్2 డిపో మేనేజర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ కు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

**వరంగల్ ఆగష్టు 31 (ప్రభాతవార్త):** గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సెప్టెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను వరంగల్ జిల్లా కోర్టు, నర్సంపేట మండల కోర్టులో నిర్వహించడానికి అన్ని పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె గురువారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు తమ కేసులను సెప్టెంబర్ 2నుండీ 9 సాయంకాలం 5గంటల వరకు రాజీ కుదుర్చుకునేలా ప్రీ లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రీ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, బిజినెస్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్‌కేసులు, ట్రాఫిక్ ఈ ఛాలన్ కేసులు ప్రీ లిటిగేషన్ కేసులు ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు మంచి అవకాశం అన్నారు. జీతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ ప్రీ లోక్ అదాలత్‌తో పట్ల ఎటువంటి సలహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కొరకు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## నగదు సొమ్మును అందించిన పోలీసులు



**గార్ల, ఆగష్టు31 (ప్రభాతవార్త):** పోగొట్టుకున్న నగదును తిరిగి బాధితుడికి పోలీసులు అందించిన సంఘటన మండలంలో జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి కొత్తపోచారం గ్రామంలో నగదు సొమ్ము దొరికిందని యువకులు స్థానిక పోలీస్‌స్టేషన్ అందించి నిజాయితిని చాటుకున్నారు. ఈక్రమంలో విచారణ చేయగా అదే గ్రామానికి చెందిన పసుపులేటి భిక్షమయ్య ఈనెల17 సాయంత్రం 9వేల నగదును పోగొట్టుకున్నట్లు తెలిసిందని అట్టి నగదును గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంబందిత వ్యక్తికి అందజేయడం జరిగింది. దొరికిన నగదును తనదగ్గరనే ఉంచుకోకుండా పోగొట్టుకున్న వ్యక్తి ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో ఉండవచ్చని మానవత్వంగా ఆలోచించి నిజాయితీగా పోలీస్‌స్టేషన్‌లో అందించిన యువకులను ఈసందర్భంగా అభినందించారు.

## పీఏ కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొన్న జానా దంపతులు



**హాలియా, ప్రభాతవార్త. ఆగష్టు 31:** మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డికి చాలా కాలం పీఏగా పని చేసిన చెరుకూరి పట్టెన్నచౌదరి కుమారుడైన సిద్దార్ధవిరాజిత వివాహ వేడుకలు అన్నవరం శ్రీసత్యనారాయణస్వామి సన్నిధిలో బుధవారం నిర్వహించారు. ఈవివాహ వేడుకలకు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సుమతి దంపతులు, మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్‌రావు కుమారుడు శివరాం పద్మప్రియ దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా గురువారం ఉదయం నూతన వధూవరులతో పాటు జానా దంపతులు కూడా శ్రీ సత్యనారాయణస్వామి వ్రత పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాజమండ్రిలోని వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో చెరుకూరి సుబ్బారావు మనవడు నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, కోడెల కుమార్తె విజయలక్ష్మి, డాక్టర్ చెరుకూరి వెంకటేశ్వర్‌రావు, కరటూరి నర్సింహ, బుజ్జి, చెరుకూరి కిరణ్, ఏసుబాబు, శ్రీనివాస్, ప్రసాద్, సుబ్రమణ్యం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త. ఆగష్టు 31:**



అక్కతమ్ముడు, అన్నా చెల్లెళ్ల అనుబంధాలకు ప్రతీకగా నిర్వహించుకునే రాఖీపౌర్ణమిని గురువారం హాలియా మున్సిపాలిటీలో, అనుముల మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే సోదరీమణులు సోదరుల ఇంటికి వెళ్లి నివాళిలతో సోదరులకు రాఖీలను కట్టారు. అదే విధంగా స్వీట్ తినిపించి నోరు తీపి చేశారు. ఈసందర్భంగా సోదరులు తమకు ఉన్నదాంట్లో శక్తిమేరకు ఆడపిల్లలకు ఇచ్చి తృప్తిపరుస్తారు. కాంగ్రెస్ ఖపర్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డికి అనుముల పార్టీ కార్యాలయంలో మహిళలు, చిన్నారులు రాఖీలను కట్టారు.




## చిన్నారులకు కుర్చీలు, వాటర్‌క్యాన్ పంపిణీ



**వైరా, ఆగస్ట్31, (ప్రభాతవార్త):** మండలం జింకలగూడెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు, వాటర్‌క్యాన్, టేబుల్, పుస్తకాలు, వస్తువులను భద్రపరచడానికి ర్యాక్‌ను ఏనుగు కిరణ్‌బాబు జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాలతీదాస్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన వస్తువులు మా సంస్థ ద్వారా అందించాలనే ఆలోచన చేసిన కిరణ్‌బాబును, వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సాహిత్య విభాగం దక్షిణ చెన్నై జిల్లా కార్యదర్శి ఏనుగు కిషోర్‌బాబు, బిజెపి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు, సంస్థ ప్రతినిధులు కిరణ్‌బాబు, సభ్యులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



**వైరా, ఆగస్ట్31, (ప్రభాతవార్త):** వైరా మున్సిపాలిటీ 7వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఫణితి ఉష, ఫణితి సైదులు దంపతులు ఆధ్వర్యంలో ఫణితి అబ్బాస్, రాజేశ్వరి కుమారుడు ఫనితి వేదాంత్‌కి సంగారెడ్డి మెడికల్(ఎంబిబిఎస్) సీటు సాధించిన సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంవత్సరానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, పోటు ధు, దార్ల శేఖర్, వీరంశెట్టి సీతారాములు, బుగ్గనేని వెంకటేశ్వరరావు, దారా వెంకన్న, బీరవెల్లి గురవయ్య, ఫనితి సుందర్‌రావు, ఫనితి పిచ్చయ్య, కంద్రా శ్రీను, ఫనితి శేషగిరి, రేచర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ బ్యూటీ పార్లర్ ప్రారంభించిన కౌన్సిలర్ సునీత ప్రసాద్

**వైరా, ఆగస్ట్31, (ప్రభాతవార్త):**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో శారద నర్సింగ్ హోమ్ దగ్గర ఓజి బ్యూటీ పార్లర్‌ను ఆ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద ప్రారంభించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ వైరాలో మొట్టమొదటిసారిగా బ్యూటీ పార్లర్ పెట్టడం జరిగిందని సునీత అన్నారు. ఈ బ్యూటీ పార్లర్ పెళ్లిళ్ళకు ఫంక్షన్‌లకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సునీత డాక్టర్ కోటయ్య, చలపతి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.




# సత్తుపల్లిలో గడపగడపకు కాంగ్రెస్

## కాంగ్రెస్ మాన్ ఫెస్టోను ప్రజలకు వివరించిన కొండూరు

*సత్తుపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త :*

సత్తుపల్లి పట్టణంలోని వెంగళరావునగర్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ గురువారం విస్తృతంగా పర్యటించారు. రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచార కో- కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్టు కోసం ఆశిస్తున్న కొండూరు సుధాకర్ వెంగళరావునగర్‌లోని పలు వీధులలో విస్తృతంగా తిరిగి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డిలు ప్రకటించిన మాన్ ఫెస్టోను ఈ సందర్భంగా వెంగళరావునగర్‌లోని పుర వీధులలో కొండూరు వివరించడం జరిగింది. రానున్న ఎన్నికలో కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగేందేమీ లేదని, ఆనాడు



కాంగ్రెస్ పార్టీలో చేసిన అభివృద్ధి పనులు తప్ప నేడు కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు చేసిందేమీ లేదని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన వివరించారు. రాష్ట్రంలోని రానున్నది కాంగ్రెస్ పాలనే అని ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులకు ఏక కాలంలో రూ. 2 లక్షల రుణ మాఫీ, అర్హులైన పేద ప్రజలకు ఇందరమ్మ ఇల్లకు రూ. 5 లక్షులు, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఉచిత స్కూటీలు, నిరుద్యోగ యువతీ యువకులకు నిరుద్యోగ బృతి, ఒంటరి మహిళలకు , వృద్ధులకు, రైతులకు మరియు కౌలు రైతులకు ఎకరానికి రైతు సాయం కింద ఎకరాకు రూ 15వేలు పెట్టుబడి సహాయం, తదితర పథకాలను అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనుందని సుధాకర్ ప్రజలకు వివరించారు. ఏఐసిసినాయకులు రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన మాన్ ఫెస్టో క రపత్రాలను వెంగళరావు నగర్‌లోని ప్రతి వీధిలోని గడపగడకు వెళ్లి ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా కొండూరు సుధాకర్‌కు మహిళలు, పురుషులు స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, కౌన్సిలర్‌లు మందపాటి పద్మావతి జ్యోతి, రవీంధర్‌రెడ్డి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మానస నాని, టెక్స్‌మో కృష్ణారెడ్డి, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, ఉడతనేని అప్పారావు, కొత్తూరు కోటేశ్వరరావు, కిరణ్ రెడ్డి, కాంతారావు, ధరావత్ నాగరాజు, మహేంద్ర పాషా, మండల నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన ఎంపీపీ, అంగన్‌వాడీ టీచర్లు

## మినీ అంగన్‌వాడీలు అప్‌గ్రేడ్, సర్వీస్ బెన్‌ఫిట్ రూ. 1 లక్ష

*సత్తుపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త :*

రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు గురువారం రాఖీ కట్టి సీటు అందించి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఎంపీపీని ఆశీర్వదించారు. రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలుగా అప్ గ్రేడన చేస్తూ పధవీ విరమణ 65 సంవత్సరాలు పెంచుతూ సర్వీస్ బెన్‌ఫిట్ రూ.1 లక్ష ప్రకటించినందుకు గాను

ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు రాఖీ



పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం క్యాంపు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లుకు రాఖీ కట్టి ఘనంగా సన్మానం చేశారు. అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అంగన్‌వాడీ సమస్యలపై పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మినీ అంగన్‌వాడీల అప్ గ్రేడ్‌కు టీచర్ల వయోపరిమితి 65 సంవత్సరాలకు, రిటైర్డ్‌మెంట్‌కు రూ. 1 లక్ష, హెల్పర్



రిటైర్డ్‌మెంట్‌కు రూ.50 వేలు ప్రభుత్వం పెంచడానికి ఎమ్మెల్యే సహకరించినందుకు ఆయనకు సన్మానం చేసి రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మోటపోతుల కృష్ణ కుమారి, పి. జయలక్ష్మి, స్వరూప రాణి, విజయ ఉషా రాణి, బండి రజని, సామ్రాజ్యం, పి. విజయమ్మ తదితరులున్నారు.

## తుమ్మలకు రాఖీ కట్టిన డా. రాఘమయి

*సత్తుపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త :*

రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు డా. రాఘమయి దయానంద్

గురువారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కాఖీ కట్టారు. దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఆయన స్వగృహానికి వెళ్లి డా. మట్టా రాఘమయి తుమ్మల నాగేశ్వరరావుకు రాఖీ కట్టి మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా తుమ్మల డా. రాఘమయిని ఆశీర్వదించారు.



## ఘనంగా రక్షాబంధన్

*గార్ల, ఆగష్టు31 ప్రభాతవార్త:*

అన్నా, చెల్లెళ్ళ, అక్క తము మ్ముళ్ల అనురాగ బంధాలు, రక్త సంబంధంతో పాటు ఆత్మీయ అనుబంధం గల అక్కా చెల్లెలు, తమ సహోదరులకు వారి హృదయాల్లో ఉన్న ప్రేమకు గుర్తుగా జీవితకాలం ధైర్యాన్ని, సంతోషాలను అందించి తోడుగా ఉండాలని రాఖీపట్టీలను కట్టి అనుబంధాలను రెటి ్టంపు చేసేలా గురువారం మండలంలో రక్షాబంధన్‌ను అత్యంత సంబరాలతో ఘనంగా జరుపుకున్నారు. నడుస్తున్న కంప్యూటర్ జనరేషన్‌లో, తీరిక లేక దూరమవుతున్న తోబుట్టు సంబందాలు రాఖీపట్టీలతో తీరిక చేసుకోవడంతో దగ్గరవుతాన్నాయి, గ్రామాలలో ఈసందడి మరింతగా కనబడుతుంది. రెండు రోజులు ముందుగా పుట్టింటికి, సోదరుడి ఇంటికి వెళ్ళాలని అతృత, మహిళలు తెల్లవారు జామునే లేచి తలంటు స్నానాలు ఆచరించి ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కొండంత అండగా ఉండే అన్నలకు, తమ్ములకు రాఖీలను కట్టి సంతోషాలతో పాటు కష్టాలలో వెన్నంటి



ఉండాలని రక్షగా రాఖీపట్టీని కట్టి హారతి అందించి, స్వీట్లు తినిపించడం జరిగింది. సోదరులు తన తోబుట్టువుకు కానుకలు అందించి ఎల్లవేళలో వెన్నంటి ఉంటానని ధైర్యాన్ని మనుసునిండ అందించడంతో అంతా ఇంట్లో సందడి సంబురాలు చేసారు. మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రతి ఇంటా ఆడపడుచులు పుట్టింట సందడితో గ్రామాలు కళకళలాడాయి. తోబుట్టువులతో పాటు ఆత్మీయులు కూడ సోదర భావంతో రాఖీలు కట్టి ఆత్మీయతను పంచుకొని కుటుంబ సంబందాలను పెంచుకున్నారు. జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, ఎంపిపి మూడ్ శివాజీ, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు, వివిధ పార్టిల నేతలు మండల ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ సందర్భంగా రెండు రోజులు మండల కేంద్రంలో వ్యాపార దుకాణాలు మహిళలతో కిటకిటలాడాయి.

## చిట్లూరి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



*పెనుబల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామానికి చెందిన చిట్లూరి సత్యనారాయణ మాతృమూర్తి చిట్లూరి సరోజిని ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. సరోజిని చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కనగాల వెంకటరావు, చిట్లూరు సత్యనారాయణ, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్



*కల్లూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త*

అన్నా తమ్ముడు, అక్క చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక అని ఈ ఏడాదంతా భగవంతుడు తోడుగా ఉండాలని కోరుతూ చెల్లెళ్ళు అన్నదమ్ములకు రాఖీ కడతారు. పౌర్ణమి రోజున రాఖీ కట్టి తన అనుబంధాన్ని చాటారు. ఒక కుటుంబంలోనే కాకుండా సమాజంలోని అన్ని ప్రాంతాల్లో కుటుంబాలలో అన్ని మతాలలో, సామాజిక వర్గాలలో అనుబంధానికి ప్రతీకగా రాఖీ కడతారు. సుదూర ప్రాంతాలలో ఉన్న వారికి కూడా వాహనాల్లో వెళ్ళి రాఖీలు కట్టి అన్నదమ్ముల అనుబంధాన్ని తమ తీపి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటూ ఉన్నారు. ఈ సందర్భంగా కుటుంబాలలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రభుత్వ గురుకుల కళాశాల, కార్యాలయంలో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత తమ సిబ్బందికి రాఖీ కట్టి అన్నదమ్ముల అనుబంధాన్ని తెలిపారు.

## సమ్మెతో స్థంభించిన ఆరోగ్య సేవలు



*కల్లూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త*

సెకండ్ ఎఎన్ఎంల సమ్మెతో ఆరోగ్య సేవలు మండల పరిధిలోని చెన్నూరు, కొర్లగూడెం, కల్లూరు ఏ ఆరోగ్య ఉప కేంద్రాలలో ఆరోగ్య సేవలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత 15 రోజులుగా ఉప కేంద్రాలలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందాల్సిన ఆరోగ్య సేవలు నిలిచిపోయాయి. దీంతో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, కేసీఆర్ కిట్ ఆన్‌లైన్ నమోదు, బిపి, షుగర్ మందులు పంపిణీ, కుష్టు వ్యాధి సర్వే, బోదకాలు సర్వే, వ్యాధి నిరోధక టీకాలు, మందు గోళీలు పంపిణి, క్షయ వ్యాధిగ్రస్తులు, మందుల పంపిణి, ఆరోగ్య మహిళా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలో నిలిచిపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు ఆరోగ్య ఉపకేంద్రాలలో సెకండ్ ఎఎన్ఎంలు మాత్రమే ఉండటం వలన సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆ భారం ఇతరులపై వేయడం వలన వారు కూడా చేయలేని పరిస్థితిలో చేతులేత్తే శారు. వారి సమస్యలను, డిమాండ్లను పరిష్కరిచాలని కోరుతూ ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వారి సమస్యలు పరిష్కరించి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆరోగ్య సేవలు ఆరోగ్య సేవలు కుంటు పడకుండా వారి సమస్యలు పరిష్కరించి విధుల్లో చేరేటట్లు చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కామేపల్లిలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను కామేపల్లి మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. అక్కా చెల్లెళ్ళు అన్నాతమ్ముళ్లకు ప్రేమానురాగాలతో రాఖీలను కట్టి ఆత్మీయానురాగాలను పంచుకున్నారు. అపూర్వ అనుబంధాల వేడుకలను పురస్కరించుకుని రాఖీలను కట్టి ఆనందోత్సాహాన్ని పంచుకున్నారు. మనదేశ సాంప్రదాయం ప్రకారం ఇంటి ఆడపడుచు రాఖీలను కట్టి ప్రతిరూపంగా నిలిచారు. అంతటి శక్తిగల సోదరిచేత రాఖీని కట్టించుకుంటే అరిష్టాలు అన్ని తొలగి దేవతలందరి అనుగ్రహం కలిగి సర్వజగ రక్ష ఏర్పడుతుందని నమ్మకం. శ్రావణమాసంలో పౌర్ణమిరోజు వచ్చిన ఈ పండుగను సాంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రధాన కార్యక్రమం మండల కేంద్రమైన కామేపల్లిలో



జరిగింది. వేడుకల ప్రాధాన్యతను చాటుతూ ఆత్మీయానురాగాలను చాటుతూ ప్రతిఒక్కరికి రాఖీలను కట్టి రక్షాబంధన్ గొప్పతనాన్ని చాటిచెప్పారు. తోబుట్టువుల మధ్య ప్రేమానురాగాలకు అవధులు ఉండమని, నుదుట తిలకం దిద్ది సోదరునికి దేవతలందు రక్షగా నిలవాలని కాంక్షిస్తూ రక్షా బంధన్ కట్టి నోరు తీపి చేశారు. ఇందుకు ప్రతీకగా సోదరుడు తన ప్రాణాలను త్యాగం చేసియినా సరే ఆమెకు జీవితాంతం అండగా నిలుస్తానని ప్రతినబూనారు. పసుపు కుంకుమలు, కానుకలతో ఆడపడుచులను సత్కరించారు. ఏది ఏమైనా రాఖీ పౌర్ణమి వేడుకలను మండల వ్యాప్తంగా వాడవాడల్లో కన్నులపండువగా నిర్వహించారు. ప్రతి అక్కాచెల్లి ప్రతి అన్నా తమ్ముళ్ళకు రాఖీలను కట్టి ఆత్మీయానురాగాలను, రక్షసంబంధం గొప్పతనాన్ని చాటిచెప్పడం జరిగింది. పండితాపురంలో జరిగిన రక్షాబంధన్ వేడుకలలో ఖమ్మం మాజీ ఎంపి, రాష్ట్రకాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటికి మేకల అన్నపూర్ణ రాఖీ కట్టారు. స్వీటు తినిపించారు. పొంగులేటి రాఖీ పండుగ శుభాకాంక్షలుతెలిపారు. ఈ వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, మేకల లక్ష్మీనారా యణ, మల్లిఖార్జున్‌రావు, మహేష్, బానోత్ నరసింహానాయక్, ధారావత్ లాలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లిబాబుయాదవ్‌ను పరామర్శించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోరం

**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన డిసిసిబి డైరెక్టర్, మాజీ జడ్‌పిటిసి మేకల మల్లిబాబుయాదవ్‌ను మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మెన్ కోరం కనకయ్య, మువ్వా విజయబాబు గురువారం పరామర్శించారు. పండితాపురంలో ఇటీవల బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ వర్గీయుల మధ్య జరిగిన ఘర్షణల నేపథ్యంలో అరెస్ట్ అయి బెయిల్‌పై వచ్చిన మల్లిబాబుయాదవ్‌ను పండితాపురంలోని వారి నివాస గృహంకు వెళ్లి పరామర్శించారు. అనంతరంవారు మాట్లాడుతూ అధికారం ఏ ఒక్కరి సొత్తు కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. మేకల మల్లిబాబుయాదవ్‌తో పాటు కాంగ్రెస్‌పార్టీకి చెందిన వారిపై అధికార



పార్టీ వారు అక్రమ కేసులు నమోదు చేయించి జైలుకు పంపించడం అమానుషం అన్నారు. ప్రతి కార్యకర్త ప్రశాంతంగా సహనంతో ఉండాలని కోరారు. అక్రమ కేసులు, అరెస్టలతో కాంగ్రెస్ ఎదుగుదలను అడ్డుకోలేరన్నారు. పండితాపురం అక్రమ కేసులు అధికార పార్టీ ఓటమికి నాంది అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటా రాంబాబు,



ఖమ్మం కార్పోరేటర్లు మెుర్రిమేకల నాగయ్య, చేతుల నాగేశ్వరావు, తిరుపతిరావు, పొదిల భూపతి, మంచా రమేష్, ఇమ్మడి రామనాథం, చల్ల మల్లయ్య, క్కంపూడి వెంకటేశ్వర్లు, ధరావత్ లాలు, బానోత్ నరసింహానాయక్, మేకల లక్ష్మీనారాయణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన వారి స్థానంలో ఆసరా పెన్షన్ పొందుటకు కార్యదర్శులను సంప్రదించండి

**ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి**

**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఆసరా పెన్షన్ పొందుతూ భర్త లేక భార్య మరణించిన యెడల వారి భార్య లేక భర్తకు వచ్చే మాసంలో ఫింఛన్ పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి గురువారం తెలిపారు. మరణించిన వారి స్థానంలో వృద్ధాప్య, వితంతువు పెన్షన్లు పొందుటకువారి భార్య లేదా భర్త మరణ ధృవీకరణ పత్రంతో స్థానిక పంచాయితీ కార్యదర్శిని సంప్రదించాలని కోరారు. మరణించిన వృద్ధాప్య పెన్షన్‌దారు ఆధార్ కార్డు జిరాక్స్, మరణించినవృద్ధాప్య పెన్షన్ దారు డెత్ సర్టిఫికెట్ లేదా కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రము, ప్రతిపాదిత పింఛన్‌దారు ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్‌లతో సంప్రదించాలని ఆయన కోరారు.

# ఉపాధ్యాయ సమస్యలపై పొంగులేటిని కలిసిన టిఎస్‌పిటిఏ



**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** ఖమ్మం మాజీ ఎంపి, టిపిసిసి ప్రచార కమిటి కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఉపాధ్యాయ సమస్యలపై టిఎస్‌పిటిఏ ప్రతినిధులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా సమస్యలను విన్నవించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దీంతో వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు షేక్ హసన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు స్వామిదాస్, అసోసియేట్ అధ్యక్షులు మహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండలంలో డబల్ బెడ్రూం ఇండ్ల పంపిణిలో ఆందోళన

**చింతపల్లి,31ఆగష్టు,ప్రభాతవార్త:** అర్హులక్నే డబల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని ప్రతిపక్ష నాయకులు, లబ్దిదారులు డిమాండ్ చేశారు. బిఆర్‌ఎస్ అధికార పార్టీ నాయకులు కేటాయించినవారి పేర్లను డ్రా తీస్తున్నారని ఆరోపిస్తూ చింతపల్లి మండల ఎంపిడివో కార్యాలయం ముందు గురువారం వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో చేపట్టనున్న డబల్ బెడ్రూం ఇండ్ల పంపిణిలో అధికార బిఆర్‌ఎస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని విమర్శించారు.

అర్హులైన నిరుపేదలకు అందకుండా అధికార పార్టీ నాయకులు చెప్పిన అనర్హుల పేర్లను డ్రాలో నమోదు చేస్తున్నారని, అధికార పార్టీ అండదండలతో పోలీసు బలగాలను ఏర్పాటు చేసి వారు కేటాయించిన పేర్లను గుట్టు చప్పుడు కాకుండా ఆర్‌డివో సమక్షంలో ఎంపిడివో కార్యాలయంలో డ్రా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హుల పేర్లను తొలగించకుండా పంపిణి చేపట్టినా, అనర్హులకు కేటాయించినా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

అధికార పార్టీ నాయకులు అధికార దుర్వినియోగం చేస్తూ నిరుపేద ప్రజలను మోసం చేస్తున్నారని వాపోయారు.




# ఎమ్మెల్యే కందాళకు ప్రజాప్రతినిధులు సన్మానం



**నేలకొండపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఒప్పించి పాలేరు నియోజకవర్గం పరిధిలోని వివిద అంతర్గత సిసిరోడ్ల నిర్మాణంకు గాను రూ.125 కోట్లు నిధులు మంజూర్ చేయించడంలో విశేషంగా కృషి చేసిన పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడికి గురువారం హైదరాబాద్ నందు పాలేరు నియోజకవర్గం లోని నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ ముఖ్య నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సేవలను వారు కొనియాడారు. స్పెషల్ డవలప్‌మెంట్ ఫండ్ క్రింద నిధులు మంజూర్ చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్, పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఖమ్మం రూరల్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, జెడ్పీటిసి మెంబర్ వరప్రసాదు పాల్గొన్నారు.

# రాఖీ పండుగ నాడు ఏవో తారాదేవి పొలం బాట



**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కామేపల్లి మండల వ్యవసాయ అధికారిణి భూక్యా తారాదేవి రాఖీ పౌర్ణమి నాడు కూడా పొలం బాట నిర్వహించారు. మండల పరిధిలోని

గోవింద్రాలలో వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న సోదరులైన అన్నదాతలు భీమా, మరికొందరికి రాఖీలు కట్టారు. స్వీట్లు తినిపించి ఆశీర్వదించారు. వానా కాలంలో సాగుచేసిన పంటలు అధిక దిగుబడిని ఇవ్వాలని తద్వారా అన్నదాతలు ఆర్థికంగా బలోపేతమై ప్రగతి పథంలో పయణించాలని, మండలం వ్యవసాయ రంగంలోఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అన్నదాతలకు బొట్లు పెట్టి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి అంతా వారికి మంచి జరగాలని ఆశీర్వదించారు. వ్యవసాయ సాగులో మెళకువలపై రైతులకు ప్రత్యక్ష పద్ధతిలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి చైతన్య పర్చడం జరిగింది. పండుగ నాడు ఏవో పొలం బాట నిర్వహించడంతో రైతులుఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం తారాదేవి వారి సోదరులకు కూడా సాంప్రదాయ బద్దంగా ఆప్యాయతా అనురాగాలు చాటుతూ రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో జర్పల బన్సీలాల్, భూక్యా శ్రీనునాయక్, రైతులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజగోపాల్‌రెడ్డికి రాఖీ కట్టిన కోడి అరుణ

**చండూరు,31ఆగష్టు,ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు సతీమణి అరుణ గురువారం రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్థానికులకు సీటు... స్థానికేతరులకు లేదు చోటు

- బీసీ నాయకులకు సమన్యాయం చేయాలి
- కష్టపడి పనిచేసిన నాయకులను గుర్తించాలి
- పారాషూట్ నాయకులను తరిమికొట్టాలి
- చేరికల పేరుతో నిర్వహించిన సభలో జనాదరణ కోల్పోయిన ఓ నాయకుడు
- 45 వేల సభ్యత్వాలు చేసిన ఎడవల్లికి టిక్కెట్ ఇవ్వాలి
- స్థానికేతరులను నమ్మవద్దు... పార్టీని నిలబెట్టిన నాయకుడు ఎడవల్లి
- విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో బీసీలకు టిక్కెట్ ఇవ్వాలి... బీసీ అభ్యర్థిగా ఎడవల్లి కృష్ణకు టిక్కెట్ ఇవ్వాలి... స్థానికేతరులకు చోటు ఇవ్వవద్దంటూ ముక్తకంఠంతో నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఎల్‌డీఎం అశ్వారావుపేట కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సకినాల వెంకటేశ్వరరావులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తి ఎడవల్లి కృష్ణ అని, స్థానికేతరులను నమ్మవద్దని హైకమాండ్‌ను కోరారు. అధినాయకత్వం స్థానికులకు సీటు ఇస్తేనే పార్టీ గెలుస్తుందని, పారాషూట్ నాయకులను తరిమికొట్టాలని, వారి వల్లనే పార్టీలో చీలికలు మొదలయ్యాయని అన్నారు. చేరికల పేరుతో నిర్వహించిన సభలో జనాదరణ కోల్పోయిన నాయకుడు తన వర్గీయులను నిలబెట్టేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నాడని, ఓట్ల సమయంలో పుట్టుకొచ్చే నాయకులు పార్టీ పటిష్టత కోసం ఎందుకు పనిచేయడం లేదని, టిక్కెట్ కోసం పార్టీలు మారే వారిని నమ్మవద్దని, అలాంటి వారిని తరిమికొట్టాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్న ఎడవల్లికి సీటు ఇస్తే ఖచ్చితంగా గెలుస్తారని, డబ్బులు ఎర చూపించే నాయకులను కొత్తగూడెం ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. కేవలం టిక్కెట్ కోసమే పార్టీ కండువాలు కప్పుకున్న వారికి టిక్కెట్ ఇవ్వవద్దని, కాంగ్రెస్ పార్టీ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న ఎడవల్లికి న్యాయం చేయాలని అన్నారు. జనాదరణ లేని నాయకుడు, మరోనాయకుడు వచ్చిపోయేది కూడా తెలియని నాయకులు మరొకరు ఉన్నారు.. ఇలాంటి వారి వల్ల కార్యకర్తలు గందరగోళానికి గురవుతున్నారని, ఇలాంటి వచ్చిపోయే నాయకులను ఎంటర్‌టైన్ చేయవద్దని, అసలు వారికి అవకాశం ఇవ్వవద్దని అన్నారు. స్థానికుడిగా ఎడవల్లి కేవలం కొత్తగూడెం స్థానంపైనే ఆశలు పెట్టుకున్నారని, కానీ కొంత మంది నాయకులు మాత్రం రెండు మూడు స్థానాల్లో పార్టీ టిక్కెట్ కోసం ట్రై చేస్తున్నారని అన్నారు. ప్రతీ పార్లమెంట్‌కు రెండు బీసీ టిక్కెట్లు ఇస్తాం అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చెప్పింది చెప్పినట్టు జిల్లాలో కూడా ఉన్న ఒకే ఒక జనరల్ టిక్కెట్ గత 50 సంవత్సరాలుగా బీసీ సామాజిక వర్గానికి ఇవ్వడం జరుగుతుందని, అదే విధంగా బీసీ కోటాలో ఇక్కడ టిక్కెట్ ఎడవల్లి కృష్ణకు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతీ ఒక్క కార్యక్రమం చేసుకుంటూ నియోజకవర్గంలో ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకి అండగా ఉంటూ వారి కష్టాల్లో పాలుపంచుకుంటూ నిత్యం బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తున్న నాయకుడు ఎడవల్లి కృష్ణ, అదే విధంగా నియోజకవర్గంలో 45 వేల సభ్యత్వాలు చేపించి పది లక్షల రూపాయలు రుసుం కట్టిన నాయకుడు ఎడవల్లి కృష్ణ, ఇకనకడ పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకుడు బీసీ సామాజిక వర్గానికి చెందిన వాడు అని, నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం, కాంగ్రెస్ పార్టీ నుంచి టిక్కెట్ ఇచ్చే అర్హత కేవలం ఎడవల్లి కృష్ణకి మాత్రమే ఉందని అన్నారు. స్థానికేతరులు ఇక్కడికి వచ్చి టిక్కెట్ నాది నాకు టిక్కెట్ వచ్చింది... కొత్తగా క్యాంపు కార్యాలయాలు పెట్టి కొందరు వలస వాదులు వచ్చి ఇక్కడ కార్యకర్తలను, నాయకులను అయోమయ స్థితిలో పడే విధంగా చేస్తున్నారని, ఈ విషయం పట్ల అధిష్టానం తొందరగా నిర్ణయం తీసుకొని రాహుల్ గాంధీ వరంగల్ సభలో ఇచ్చిన మాట ప్రకారం కష్టపడి పనిచేసిన వారికి టిక్కెట్ ఇస్తామని హామీ ఇచ్చారని, దాని ప్రకారం సర్వే పరంగా చూసుకున్న ఇక్కడ అర్హత కేవలం ఎడవల్లి కృష్ణకి మాత్రమే అర్హత ఉందని, ఎడవల్లిని కాదు నీ టిక్కెట్ ఎవరికీ ఇచ్చినాఓడిపోతారు తప్ప గెలవరు, కొత్తగూడెంలో ఓసీ సామాజిక వర్గం ఓట్లు ఎక్కువ సమర్ధుడు అయిన ఎడవల్లి కృష్ణకి టిక్కెట్ ఇవ్వాలని అఖండ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మాది ఇచ్చిన మాట రాహుల్ గాంధీ తప్పుతే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వారందరూ కూడా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో నూకల రంగారావు, సకినాల వెంకటేశ్వరరావు, చారి, సిరంగి శ్రీనివాస్, పాంచాల నాగభూషనం, కట్ట సోమయ్య, గురజాల సీతయ్య, నాగేశ్వరరావు, సారంగపాణి, చంద్రగిరి సత్యనారాయణ, సాంబయ్య, తారల కోటేశ్వరరావు, డాక్టర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

- మణుగూరు మండలంలో రూ.8కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 ః రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధిలో దూ సుకెళుతుందని, ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలో సుమారు రూ.8కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న పలురకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి మాట్లాడారు. మణుగూరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి బాంబేకాలనీ వరకు రోడ్డు వైడినింగ్, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ కోసం ఎస్‌డీఎఫ్ నిధులు రూ.8కోట్లు మంజూరు వచ్చాయన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, వి.ప్రభాకర్‌రావు, కత్తిరాము, కీసర శ్రీనివాసరెడ్డి, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, యూసఫ్ షరీఫ్, జావిద్‌పాష, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా రంగా కిరణ్

కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:



ప్రతీ ఏడాది కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించే వినాయక ఉత్సవాలకు సంబంధించిన కమిటీ ఎంపికను గురువారం నిర్వహించారు. పట్టణంలోని భజన మందిరం సమీపంలో ఉన్న వివేకానంద స్కూల్‌లో ఈ మేరకు అధ్యక్ష, కార్యదర్శులను నియమించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, వందనపు శ్రీధర్‌లను గౌరవ అధ్యక్షులుగా నియమించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అధ్యక్షుడు రంగా కిరణ్, ప్రధాన కార్యదర్శిగా దారా రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ఉత్సవాలను ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహించేందుకు శాయశక్తులా కృషి చేసానని హామీ ఇచ్చారు. తొమ్మిది రోజుల పాటు జరిగే గణపతి నవరాత్రి ఉత్సవాలతో పాటు నిమజ్జనం కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసేందుకు అవసరమైన సహకారాలు అందించడంతోపాటు కమిటీని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు. కార్యక్రమంలో గడదేశి వెంకటేశ్వర్లు, ఎణ్వఈకే శర్మ, సీరా చిరంజీవి, దుర్గా ప్రసాద్, లక్ష్మణ్, గుమలాపురం సత్యనారాయణ, కూరపాటి రవీందర్, మెరుగు చింటేశ్వర్‌రావు, రామకృష్ణ, జల్లారపు శ్రీనివాస్, దిడ్డి రామన్ ఉన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో కానిస్టేబుల్‌ని హత్యచేసిన మావోయిస్టులు

చర్ల ప్రభాతవార్త: ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దువాలిపరలోని టోయ్నార్‌లో అసిస్టెంట్ కానిస్టేబుల్ బుద్రామ్ అవలంను గురువారం మావోయిస్టులు హత్య చేశారు. అసిస్టెంట్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బుధ్రామ్ అవలం గత రెండు రోజుల క్రితం సెలవుపై తన స్వగ్రామమైన జంగ్లాకు వెళ్లాడు. ఈ క్రమంలో తిరిగి విధుల్లో జాయిన్ అయ్యేందుకు ఆగస్టు 30న తన మేనల్లుడుని వెంట తీసుకొని ద్విచక్ర వాహనంపై గంగలూరులోని దువాలిపరకు బయలు దేరారు. కొద్ది సేపటిలో అక్కడకు చేరుకుంటాము అనుకున్న క్రమంలో దువాలిపరలో కొందరు మావోయిస్టులు జవాన్‌ని అపహరించి కొంత దూరం తీసుకెళ్లి పదునైన ఆయుధంతో హత్య చేశారు. దీంతో విషయం తెలుసుకున్న భద్రతా బలగాలు సంఘటనా ప్రదేశానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గంగులూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు అరాతీస్తున్నారు.



## భద్రాద్రి రామయ్య సేవలో రంపచోడవరం సబ్ కలెక్టర్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభంబన్‌స్వాల్ ఐఏఎస్ దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదం, అక్షతలు వితరణ గావించారు.

## స్మార్ట్‌కిడ్స్‌లో రక్షాబంధన్ వేడుకలు



ఖమ్మం, ప్రభాతవార్త: స్థానిక స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో గురువారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు తమ తోటి తరగతి విద్యార్థులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. తమ సోమదరుల ముంజేతికి రాఖీలు కట్టి సోదరీమణులు తమ అనుబంధాన్ని చాటారు. రక్షాబంధన్ ఉత్సవంతో పాఠశాలలో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ సోదర ప్రేమకు రాఖీలు ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. పురాణాల కాలం నుంచి రక్షాబంధన్‌కు ప్రముఖ స్థానం ఉందన్నారు. ప్రతి ఇంట్లో సోదరీ సోదరుల ధృడమైన విశ్వాసానికి, అనుబంధానికి రక్షాబంధన్ వేడుకలు అందరిలో ఉత్సాహాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.